నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
గురువారం 11-1-2024
పేజీలు6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం




## పూర్తి పారదర్శకంగా
# ఎన్నికల ప్రక్రియ

**అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి**



అనకాపల్లి రూరల్, జనవరి 10, మేజర్ న్యూస్: జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు తొలగింపులు చేస్తూ పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను అనుసరించి ఎన్నికల ప్రక్రియకు సంబం ధించి ప్రతి విషయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. అధికారులు సిబ్బంది శిక్షణ, పోలింగ్ కేంద్రాల పరిస్థితులు, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించడం, టీవీలో పత్రికలలో వచ్చిన వార్తలపై తక్షణ స్పందన ఉంటుందన్నారు. తప్పులు చేసిన బూత్ స్థాయి అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల విధులలో ఉన్న అధికారులు సిబ్బంది రాజకీయ పార్టీల నమ్మకం కలిగి ఉండాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఉంటుందన్నారు. పార్టీల ప్రతినిధుల కోరిక మేరకు రెవెన్యూ అధికారులే కాకుండా జీవీఎంసీ, ఎక్సైజ్ అధికారులు సమావేశానికి హాజరవుతారని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, రాజకీయ పార్టీల ప్రతినిధులు బి. శ్రీనివాసరావు (టిడిపి), పి.రామకృష్ణ (వైసిపి), కె.హరినాథ్ బాబు (ఆప్ ఆద్మీ), ఎస్.వి.వి. రామచంద్రరావు (బీఎస్పీ) ఎన్నికల విభాగం డిటి రవికుమార్, ఎస్.ఏ.తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు

## దొరికినంత దోచేస్తున్న..
# సివిల్ సప్లై చెకింగ్ ఇన్స్పెక్టర్లు

**-చోద్యం చూస్తున్న అధికారులు**

**-గాజువాకలో రెచ్చిపోతున్న అన్నదమ్ముల రైస్ మాఫియా**



**గాజువాక, జనవరి 10, మేజర్‌న్యూస్ :** సర్కిల్ 3 సివిల్ సప్లై చెకింగ్ ఇన్స్పెక్టర్లు దొరికిన దగ్గర దొరికినంత దోచేస్తున్నారు. ఈ విషయంపై సివిల్ సప్లై అధికా రులం దరికీ తెలిసినా ఏమి పట్టలేనట్టు చోద్యం చూస్తున్నారు. సాక్షాత్తు జిల్లా జాయింట్ కలెక్టర్ రైస్ మాఫియా పై కేసులు పెట్టాలని పలుమార్లు హెచ్చరిస్తున్నప్పటికీ సివిల్ సప్లై చెకింగ్ అధికారులు మాత్రం సంక్రాంతి మామూ లు అంటూ దొరికిన దగ్గర దొరికినట్టు దోచేస్తు న్నారు. గాజువాకలో చెందిన ఇద్దరు అన్నదమ్ములు భారీగా రైస్ వ్యాపారం చేస్తున్నప్పటికీ వారిపై చర్యలు కనీసం తీసుకోకపోవడంపై పలువురు సివిల్ సప్లై



అధికారులపై మండిపడు తున్నారు. ఇప్పటికే ఈ ఇద్దరు అన్నదమ్ములు తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయ లుగా చేస్తూ అడిగిన వారిని తమ దగ్గరకు పిలిపించుకొని హత్యాయత్నం చేశారు. ఈ విషయం అంతా తెలిసిన సివిల్ సప్లై అధి కారు లు మాత్రం మిగతా 2లో

# జగన్ రెడ్డి పాలనలో ధరాఘాతం

**5 ఏళ్లలో ఉత్తరాంధ్రకు ఏం ఒరగబెట్టారు?**

**బూతులు తిట్టిన వారికే వైసీపీలో సీట్లు...ఇదొక రోత రాజకీయం**

**గంజాయి, అప్పులు, నిరుద్యోగంలో రాష్ట్రాన్ని జగన్ నెం.1 చేశాడు**

**బొబ్బిలి రా..కదలిరా బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు**







**విజయనగరం బ్యూరో, జనవరి 10,మేజర్‌న్యూస్ :**జగన్ రెడ్డి పాలనలో పెరిగిన నిత్యవసర ధరలతో పేదలు సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకునే పరిస్థితి కూడా లేదని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలో బుధవారం నిర్వహించిన రా..కదలిరా బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. "నేడు జనసునామీతో బొబ్బిలి కోట బొబ్బిలి పులిలా గర్జిస్తోంది. ఈ గర్జనకు తాడేపల్లి ప్యాలెస్ పిల్లి వణికిపోతోంది. గతంలో బొబ్బిలి రాజులు ప్రజల కోసం పనిచేశారు..నేడు సైకో స్వార్థంతో రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారు. 5 కోట్ల ప్రజల భవిష్యత్తు కోసమే రా...కదలిరా అని పిలుపునిచ్చా. రోడ్లు కూడా సరిగా లేని సమయంలో ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకుని రాష్ట్రాన్ని అభివృద్ధిచేశాం. టెలికమ్యూనికేషన్ కు నాంది పలికాం. ఐటీ అభివృద్ధికి బాటలు వేశా. యువతకు అవకాశాలు కల్పిస్తే ప్రపంచాన్ని జయించే శక్తిగా ఎదుగుతారు. హైదారాబాద్ లో అడుగడుగునా నా అభివృద్ధి కనిపిస్తుంది. నేను ఐటీ అభివృద్ధి చేయటం వల్లే అనేక దేశాల్లో తెలుగు జాతి స్థిరపడింది. నాకు కష్టం వచ్చినపుడు 80 దేశాల్లో తెలుగు వారు మద్ధతు తెలిపారంటే అది మన సత్తా. 5 ఏళ్లలో జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాతియుగం వైపుగా నడిపిస్తున్నారు. మీకు రాతి యుగం కావాలో.. స్వర్ణయుగం వైపు నడుస్తారో నిర్ణయించుకోండి. వైసీపీ పాలనలో అడుగడుగునా అన్యాయాలు, దౌర్జన్యాలే. నూతన సంవత్సరంలో స్వర్ణయుగం కోసం సంకల్పం చేశా. తెలుగు వారికి సంక్రాంతి పెద్ద పండుగ. పెరిగిన నిత్యవసర ధరలతో పేదలు పండుగ చేసుకునే పరిస్థితి లేదు. టీడీపీ హయాంలో సంక్రాంతి, క్రిస్మస్ కానుకలు ఇచ్చాం. రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు 8 రకాల సరుకులు ఇచ్చాం. అన్న క్యాంటీన్ ద్వారా రూ.5కే పేదలకు మూడు పూటలా అన్నం పెట్టాం. జగన్ రెడ్డి అన్న క్యాంటీన్లు మూసేసి పేదల పొట్టకొట్టారు. టీడీపీ అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు మళ్లీ ప్రారంభిస్తాం. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్. 1983లోనే రూ.2లకే కిలో బియ్యం, సగం ధరకే చీర, దోవతి, పక్కా ఇళ్ల నిర్మాణం వంటి పథకాలకు శ్రీకారం చుట్టారు. నేను చంద్రన్న భీమా, విదేశీ విద్య, పెళ్లికానుక వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తే జగన్ రెడ్డిగ మిగతా 2లో

# షాపింగ్ కోసం నగరానికి క్యూ!

**సాయంత్రం వేళ మార్కెట్లు కిటకిట-బ్రాండెడ్ దుస్తుల వైపు యువత**

**రూ. కోట్లలో వస్త్ర వ్యాపారం**



**విశాఖపట్నం, జనవరి 10, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండగ.. కొత్త బట్టలే ప్రతీ ఇంట పెద్ద చర్చ జరుగుతోంది...ఈ బట్టల కొనుగోళ్ల కోసం విశాఖకు సమీప జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. బుధవారం నుంచీ పాఠశాలలకు సెలవులు ఇచ్చేయడంతో ఇక బట్టలు కొనేందుకు...పండగ సామాన్లు పెద్ద ఎత్తున కొనేందుకు వచ్చిన వారితో విశాఖ సందడిగా మారిపోయింది. సాయంత్రం అయితే కూడళ్లు కిక్కిరిసిపోయి కనిపిస్తున్నాయి. ఇక జగదాంబ, పూర్ణామార్కెట్, వంటి ప్రాంతాల్లో అయితే మరీ దారుణంగా జన సందోహం ఉంది. ఒకరి నుంచి ఒకరు తప్పించుకుని వెళ్లడమే గగనమవుతోంది. సంక్రాంతి శోభతో ఇంటింటినీ నగర ప్రజలు సింగారిస్తున్నారు. గత మాసం నుంచీ రంగులు వేస్తూ అందంగా తీర్చి దిద్దుతున్నారు. ఇక పండుగ వేళ సమీపిస్తుండడంతో ఊరెళ్లేందుకు...అక్కడి బంధుమిత్రులకు కొత్త బట్టలు అందించేందుకు నగర వాసులు పెద్ద ఎత్తున వస్త్ర దుకాణాలకు ఎగబడుతున్నారు. వీరితో పాటు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు కూడా నగరంలోని వస్త్ర దుకాణాలకు క్యూ కడుతున్నారు. నగరంలోని సీఎంఆర్, ఎస్‌ఆర్, లక్కీ, కళానికేతన్, తుమ్మిడి బ్రదర్స్ సౌత్ ఇండియా, ఆర్‌ఎస్ బ్రదర్స్‌తో పాటు రిలయెన్స్, లైఫ్ స్టైల్, వంటి వస్త్ర దుకాణాలు రద్దీగానే ఉన్నాయి. గత నెల రోజులుగా వస్త్ర వ్యాపారం నగరంలో మిగతా 2లో

## విశాఖ-కాకినాడ వీకే పీసీపీఐఆర్‌యుడీఏ ఛైర్మన్‌గా
# చొక్కాకుల వెంకటరావు



విశాఖపట్నం, జనవరి 10: విశాఖపట్నం కాకినాడ పెట్రోలియం కెమికల్ పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ గా చొక్కాకుల వెంకటరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే తనకు ఈ పదవి రావడానికి ముఖ్య కారకులైన ఉమ్మడి విశాఖ జిల్లాల ప్రాంతీయ సమన్వకర్త వైవీ సుబ్బారెడ్డికి, ఉప ముఖ్య మంత్రి బూడి ముత్యాల నాయుడుకి, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. తన మీద నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధికి, 2024 సంవత్సరంలో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## రానున్న ఎన్నికల్లో
# వైసీపీ గెలుపే లక్ష్యం

**- అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టిసారించండి**

**- అధిష్టానం ఎంపిక చేసిన అభ్యర్థి గెలుపునకు పనిచేయాల్సిందే వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వకర్త వైవీ సుబ్బారెడ్డి - 'దక్షిణం' సమీక్షకు అసంతృప్తి కార్పొరేటర్లు**

**-ఉరికిటి, చెన్నా, విల్లూరి డుమ్మా**

(సూర్య బ్యూరో ప్రతినిధి-విశాఖపట్నం)

రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వకర్త వైవీ సుబ్బారెడ్డి కార్పొరేటర్లకు సూచించారు. బుధవారం ఎండాడలో వున్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విశాఖ ఉత్తర,





దక్షిణం, గాజువాక నియోజకవర్గాల్లో వున్న కార్పొరేటర్లతో పాటు ఉత్తర సమన్వయకర్త కెకె రాజు, గాజువాక సమన్వయకర్త ఉరుకూటి చందులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై కార్పొరేటర్లతో చర్చించారు. ఆయా వార్డుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కార్పొరేటర్లను అడిగి తెలుసుకున్నారు. తక్కువ వ్యవధిలో మిగతా 2లో

## క్రీడల్లో సత్తా చాటి
# నరసన్నపేట కీర్తి చాటండి

**మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్**



**నరసన్నపేట, జనవరి 10, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో సత్తా చాటి నరసన్నపేట కీర్తి ప్రతిష్టలు ఇనుముడంపజేయాలని ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ సీఎం జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ సభ్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. బుధవారం నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జగనన్న ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. క్రీడల్లో రాణించడం వల్ల ఉద్యోగ మిగతా 2లో

## దళితుల అభ్యున్నతి కోసం
# సీఎం జగన్ కృషి

**- డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు**

**- ఈనెల 19న విజయవాడలో**

**అంబేద్కర్ విగ్రహావిష్కరణ కరపత్రం విడుదల**



**దేవరాపల్లి, జనవరి 10, మేజర్‌న్యూస్ :** అంబేద్కర్ అడుగుజాడల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈనెల 19న విజయవాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల మహా శిల్పం, స్మృతివనం ప్రారంభిస్తారని ఈ కార్యక్రమాన్ని మిగతా 2లో

# జగన్ రెడ్డి పాలనలో ధరాఘాతం

(మొదటి పేజీ తరువాయి)

వాటినీ రద్దు చేశారు.

**పన్నుల పోటు..ధరల పెంపుతో నడ్డి విరుస్తున్న జగన్**

వైసీపీ అధికారంలోకి వచ్చాక పన్నుల పోటుతో.. ధరల పెంపుతో ఈ ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తున్నోంది. ఆర్టీసీ బస్సు ఛార్జీలు, పెట్రోల్, డీజీల్ ధరలు విపరీతంగా పెంచారు. టీడీపీ హయాంలో కరెంట్ చార్జీలు పెంచకుండా నాణ్యమైన కరెంట్ ఇచ్చాం. జగన్ రెడ్డి 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు..కానీ సక్రమంగా కరెంట్ ఇవ్వటం లేదు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇచ్చాం..నేడు అది కూడా ఇవ్వటం లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కరెంట్ చార్జీలు తగ్గిస్తాం. సోలార్ విద్యుత్ ని ప్రోత్సహిస్తాం. విజయనగరం జిల్లాకు 50 వేల సోలార్ పంపు సెట్లు ఇచ్చాం. మద్యం రేట్లు పెంచి నాసికరం మద్యంతో ఆడబిడ్డల మాంగళ్యాలతో ఆడుకుంటున్నారు. రూ.50 ఉన్న క్వార్టర్ బాటిల్ రూ.200 పెంచారు. రూ.150లు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయి.? ఎన్నికల ముందు జగన్ రెడ్డి మద్యపాన నిషేధం చేస్తానన్నడా లేదా? మద్యపాన నిషేదం చేస్తేనే ఓట్లడుగుతానని చెప్పాడా లేదా? మరి చేశాడా? మద్య నిషేదం చేయకపోగా 25 ఏళ్లకు మద్యం ఆదాయం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. చెత్తపై పన్ను వేసిన చెత్త మఖ్యమంత్రి జగన్ రెడ్డి.

**అప్పుల అప్పారావు...జగన్**

పెట్రోల్, డీజీల్ ధరలు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఏపీ నెం1. రైతుల అప్పుల ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఏపీ నెం.1. జగన్ ఒక అప్పుల అప్పారావు రూ.13 లక్షల కోట్లు అప్పులు చేశారు. అవి జగన్ మోహన్ రెడ్డి కడతాడా? ఓడిపోతే ఎక్కడికి పారిపోతాడే తెలీదు. అప్పులు మనమే కట్టాలి. గంజాయి, డ్రగ్స్ రవాణాలో కూడా ఏపీనే టాప్. గంజాయి, డ్రగ్స్ కి అలవాటు అయితే మన పిల్లల భవిష్యత్తు ప్రమాదంగా మారుతుంది. జగన్ రెడ్డి గంజాయిపై ఒక్క సారైనా సమీక్ష చేశారా? నేను ఉచితంగా ఇసుక ఇస్తే విమర్శలు చేశారు. నేడు ఇసుక దొరుకుతుందా.? మీ పొలాల్లో మట్టిని కూడా వైసీపీ నేతలు తినేస్తున్నారు. కోర్టు దిక్కరణ కేసుల్లో కూడా ఏపీనే నెం. 1.

**ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు**

ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ అన్నాడు..డీఎస్సీ అన్నాడు ఇచ్చాడా? ఒక్క ఉద్యోగమైనా ఇచ్చాడా? కమీషన్ల కోసం పరిశ్రమల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. జాబు రావాలంటే బాబు రావాలి. యువతకు ఉద్యోగాలిచ్చే బాధ్యత టీడీపీ జనసేన తీసుకుంటుంది. యువగళం నిధి కింద నెలకు రూ.3 వేల భృతి ఇస్తాం. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తాం. వర్క్ ఫ్రం హెూం విధానం తీసు కొస్తాం. నియోజకవర్గాల్లో వర్క్ స్టేషన్లు కడతాం.

**డ్రాయర్ కూడా లేని నిరుపేద జగన్**

జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో రివర్స్ లో టాప్ లో పెట్టాడు. కానీ జగన్ ఆదాయం మాత్రం టాప్. దేశంలోకెల్లా రిచెస్ట్ సీఎం జగన్. కానీ 5 ఏళ్లలో పేదల ఆదాయం పెరిగిందా? వారి జీవన ప్రమాణాలు పెరిగాయా? 5 ఏళ్లలో దోచుకోవాల్సిదంతా దోచుకుని నిరుపేదనని, పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధం అంటున్నారు. నేను పెత్తందారుడుని అంట..జగన్ నిరుపేద అంట. ఆయనకు సాక్షి పేపర్, సాక్షి టీవీ లేదంట.. ప్యాలెస్ లు, ప్యాక్టరీలు కూడా లేవుం అంట. కనీసం డ్రాయర్ కూడా లేని నిరుపేద జగన్. ముద్దులకు మురిసిపోయి ఓట్లు మీరు గుద్దారు. రూ.200 ఉన్న ఫింఛన్ రూ.2 వేలకు పెంచిన ఘనత టీడీపీదే. కానీ ఫింఛన్ రూ.1000 నుంచి రూ. 3 వేలకు పెంచానని జగన్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్తున్నారు. రూ.3 వేలు పెంచుతానని ఫించన్ పై మాట తప్పి ప్రతి ఫించన్ దారుడికి జగన్ రూ.30 వేలు బాకీ పడ్డాడు. చరిత్రలో మొదటి సారిగా కిడ్నీ, తలసేమియా బాధితులకు, మత్స్యకారులకు, డప్పుకళాకారులకు 50 ఏళ్లకే ఫించన్ ఇచ్చాం. హిజ్రాలకు ఫించన్ ఇచ్చిన ఘనత కూడా టీడీపీదే.

ఉత్తరాంధ్రలో పెత్తందార్ల పెత్తనం ఏంటి

ఉత్తరాంధ్ర టీడీపీకి కంచుకోట. వెనుకబడిన వర్గాలు అధికంగా ఉండే ప్రాంతం ఉత్తరాంధ్ర. ఉత్తరాంధ్రలో మళ్లీ బీసీల రాజ్యం వస్తుంది. టీడీపీ – జనసేన ప్రభుత్వం బీసీలను అన్ని విధాలా ఆదుకుంటుంది. ఉత్తరాంధ్రకి విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలను జగన్ సామంతరాజులుగా నియమించారు. బీసీలు అధికంగా ఉన్న ప్రాంతంలో ఈ పెత్తందార్ల పెత్తనం ఏంటి? ఉత్తరాంధ్ర నుంచి బీసీ నాయకుడు ఎర్రన్నాయుడిని కేంద్రమంత్రిని చేసిన ఘనత టీడీపీది. కిమిడి కళా వెంకట్రావు సహా అనేక మందికి మంత్రి పదవులిచ్చాం. ఉత్తరాంధ్రకు నీళ్లు, పరిశ్రమలు తెచ్చి మౌళిక సదుపాయాలు కల్పించి యువతకు ఉపాధి కల్పిస్తాం.

**ఉత్తరాంధ్ర ఆస్తులపైనే శ్రద్ధ..ప్రజలపై కాదు**

విశాఖ కేంద్రంగా అన్ని ప్రాంతాల్ని అభివృద్ధి చేసి ఉత్తరాంధ్రను సస్యశ్యామలం చేస్తాం. టీడీపీ హయాంలో రూ.1,600 కోట్లు ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశాం. కానీ నేడు ఒక్క రూపాయైనా జగన్ ఖర్చు చేశాడా? ఒక్క ప్రాజెక్టు పూర్తి చేశారా? మద్దువలస, తారకరామ, తోటపల్లి, వంశధార వంటి ప్రాజెక్టులన్నీ టీడీపీ హయాంలో పూర్తి చేశాం. నేడు అన్ని ప్రాజెక్టులన్నీ నిర్వీర్యం చేశారు. శ్రీకాకుళంలో మహేంద్ర తనయ ఆఫ్ సోర్స్ ప్రాజెక్టు పూర్తి చేయలేదు. తోటపల్లి ప్రాజెక్టు ద్వారా 2 లక్షల ఎకరాలకు నీరివ్వొచ్చు. తోటపల్లిని ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చి చివరి ఆయకట్టు దాకా నీరిస్తాం. జగన్ రెడ్డికి ఉత్తరాంధ్రలో ఉన్న ఆస్తులపై తప్ప ప్రజలపై ప్రేమ లేదు. విశాఖలో రూ.40 వేల కోట్ల ఆస్తులు కొట్టేశారు. ఎక్కడ భూమి కనపడితే అక్కడ జగన్ కన్ను పడుతుంది. మెడపై కత్తి పెట్టి బెదిరించి ఆస్తులు రాయించుకుంటున్నారు.

**భూరక్షణ చట్టం కాదు..భక్షణ చట్టం**

మన పట్టా పాసు పుస్తకాలపై జగన్ బొమ్మేంటి? ఆయనేమైనా మీతాత తరపు బంధువా? లేక మీ అమ్మమ్మ తరపు బంధువా? నిద్ర లేస్తుండగానే ఆయన బొమ్మ చూడడానికి ఆయనేమైనా వెంకటేశ్వరస్వామా? సర్వే రాళ్లపై బొమ్మలు ఏంటి? జగన్ తీసుకొచ్చింది భూ రక్షణ చట్టం కాదు..భక్షణ చట్టం. అది వస్తే మీ భూములు మీ పేర్ల మీద ఉండవు. రికార్డులు తారుమారు మీ భూముల్ని కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎట్టి పరిస్తితుల్లో దీన్ని ఆమోదించం. టీడీపీ అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ చట్టం రద్దు చేస్తాం. విజయనగరంలో గిరిజన యూనివర్సిటీ తెచ్చాం..కానీ దాన్ని నేటికి పూర్తి చేయలేదు. బోగాపురం ఎయిర్ పోర్ట్ ను పూర్తి చేయలేదు. భావనపాడు పోర్టును నేను ప్రారంభిస్తే పేరు మార్చి మళ్లీ శంకుస్థాపన చేసి అమ్మకునే పరిస్థితికి వచ్చారు. విశాఖను ఆర్థిక రాజదానిగా, ఐటీ రాజధానిగా, టూరిజం క్యాపిటల్ గా తయారు చేయాలని నేను సంకల్పిస్తే జగన్ రెడ్డి దాన్ని గంజాయి, క్రైమ్ క్యాపిటల్ మార్చారు. అందరి ఆమోదంతో అమరావతి రాజధానిగా ఏర్పాటు చేశాం. జగన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారు. వైసీపీ సినిమా అయిపోయింది. వైసీపీ ఓడిపోతేనే రాష్ట్రం గెలుస్తుంది. వచ్చే ఎన్నికలు 5 కోట్ల ప్రజలకు జగన్ కి మధ్య యుద్ధం. ఈ యుద్దంలో రాష్ట్ర ప్రజలే గెలవాలి.

**మీ ఇంట్లో చెత్త పక్క ఇంట్లో బంగారం అవుతుందా?**

ఓటమి భయంతో జగన్ రెడ్డి ఎమ్మెల్యేలను మార్చుతున్నారు. అందితే జుట్టు అందకపోతే కాళ్లు పట్టుకునే రకం జగన్ రెడ్డి. కొంతమంది మంత్రులకు కూడా సీటివ్వలేదు. కోడిగుడ్డు మంత్రికి సీటు ఇవ్వలేవు. ఆయన సొంత నియోజకవర్గంలో చెత్త అని తేలాక ఆయన్ని మరొక నియోజకవర్గంలో వేస్తే ప్రజలు అంగీకరిస్తారా? మీ ఇంట్లో చెత్త పక్కింట్లో వేస్తే బంగారం అవుతుందా? రాజాం ఎమ్మెల్యేని పాయకరావుపేటకి మార్చారు. కానీ అగ్రవర్ణాల వారిని మాత్రం మార్చకుండా జగన్ బతిమాలాడుకుంటున్నాడు. బడుగు బలహీన వర్గాల నాయకత్వాన్ని జగన్ రెడ్డి అడ్డుకునే కుట్ర చేస్తున్నారు. సామాజిక న్యాయం అంటే ఇదేనా? 80 మంది ఎమ్మెల్యేలు మార్చుతామంటున్నారు, 80 చోట్ల వైసీపీ ఓడిపోతుందంటే ప్రభుత్వం టీడీపీ జనసేనదే మరో డౌట్ లేదు. దొంగ ఓట్లపై మేం ఈసీకి ఫిర్యాదు చేస్తే వాళ్లే ఆశ్యర్యపోయారు. రాష్ట్రంలో ఓట్ల దొంగలు పడ్డారు. మీ ఓటుకు కూడా రక్షణ లేదు. ఎన్నికల వరకు అప్రమత్తంగా ఉండండి. యువత సైకిలెక్కి ప్రజల్ని చైతన్యం చేయాలి. ఎవరు ఎక్కువ బూతులు తిడితే వారికి ఎమ్మెల్యే , ఎంపీ సీట్లు ఇస్తారంటా. ఇది రోత రాజకీయం కాదా?

**జగన్..నీ ఉద్యోగాన్ని ప్రజలు ఊడగొడతారు**

బొబ్బిలిలో ఎమ్మెల్యే చినఅప్పలనాయుడు ప్రభుత్వ భూముల్ని యదేచ్చగా కబ్జా చేస్తున్నారు. అంగన్ వాడీలు ధర్నా చేస్తుంటే ఒళ్లు బలిసి చేస్తున్నారని బలిసిన మాటలు మాట్లాడుతున్నారు. అంగన్ వాడీలకు రూ.4 వేలు ఉన్న జీతం రూ.12 వేలకు పెంచిన ఘనత టీడీపీదే. జీతాలు పెంచమంటే ఎస్మా చట్టంతో వాళ్ల ఉద్యోగాలు తీసేస్తారా? జగన్ రెడ్డి...రేపు నీ ఉద్యోగం ఊడగొట్టేందుకు ప్రజలంతా సిద్దంగా ఉన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక అంగన్ వాడీల న్యాయబద్ధ డిమాండ్లు తీర్చుతాం. విజయనగరం పార్లమెంట్ పరిధిలోని ఏడుగురు వైసీపీ ఎమ్మెల్యేలు అందినకాడికి దోచుకుంటున్నారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే వేధింపులు తట్టుకోలేక సాక్షి విలేకరి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎమ్మెల్యేపై జగన్ రెడ్డి ఎందుకు కేసు పెట్టలేదు? ఇంకెంతమందిని బలి తీసుకుంటారు?

**టీడీపీ–జనసేన వచ్చాక జిల్లా సమస్యలు పరిష్కారం**

టీడీపీ – జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజయనగరం కార్పోరేషన్ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కరింస్తాం. టీడీపీ హయాంలో నిర్మించిన 4 వేల టిడ్కో ఇళ్ల పనులు పూర్తి చేసి లబ్దిదారులకు ఇస్తాం. పార్వతీపురంలో షుగర్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కరిస్తాం. బొబ్బిలిలో రైతు బజారు ఏర్పాటు చేస్తాం. పాడంగి మండలంలో వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మిస్తాం. నెల్లిమర్లలో మత్స్యకారులకు జెట్టీలు ఏర్పాటు చేస్తాం. రాజాం – పాలకొండ ప్రధాని రహదారి నిర్మిస్తాం. నేను వచ్చిన తర్వాత రోడ్లకు మహర్ధశ తీసుకొస్తా. రాష్ట్రాన్ని పునర్మించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. సంక్రాంతికి స్వర్ణ యుగం కోసం సంకల్పం చేయండి. పిల్లలకు ఉద్యోగాలు రావాలి. రైతు రాజ్యం రావాలి. పేద, వెనుకబడిన వర్గాలకు భవిష్యత్ ఉండాలని సంకల్పం చేయండి. మీ సంకల్పాన్ని జయప్రదం చేసే బాధ్యత టీడీపీ – జనసేన తీసుకుంటుంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ – జనసేన ప్రభుత్వాన్ని గెలిపించి రాష్ట్రానికి స్వర్ణయుగం తీసుకురావాలి" అని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు

## దొరికినంత దోచేస్తున్న..
# సివిల్ సప్లై చెకింగ్

(మొదటి పేజీ తరువాయి)

నిమ్మకు నీరు ఎత్తలేనట్టు వ్యవహ రిస్తున్నారు. జిల్లా సివిల్ సప్లై అధికారులకు మాత్రం దసరా ,సంక్రాంతి మామూలు అంటూ భారీగానే వసూలు చేస్తున్నారు. గాజువాక లో జరుగుతున్న రైస్ మాఫియా పై సివిల్ సప్లై అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ తక్షణమే స్పందించి సర్కిల్ 3 సివిల్ సప్లై చెకింగ్ ఇన్స్పెక్టర్లపై చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

## దళితుల అభ్యున్నతి కోసం
# సీఎం జగన్ కృషి

మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని దేవరాపల్లిలో బుధవారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్రతో కలిసి ఆవిష్కరించారు. అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా శిల్ప ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొనాలని మంత్రి బూడి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ వరదపు రెడ్డి సింహాచలం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, వైసిపి జిల్లా నాయకులు వరదపురెడ్డి లలితా నాయుడు, రొంగలి నారాయణమ్మ, గొర్రెపోటు రమాదేవి, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు కాటపల్లి అప్పారావు, స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## క్రీడల్లో సత్తా చాటి
# నరసన్నపేట కీర్తి చాటండి

మొదటి పేజీ తరువాయి)

అవకాశాలు తోపాటు పేరు ప్రఖ్యాతలు లభిస్తాయన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో క్రీడాకారులందరూ సత్తా చాటాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్, అటవీ శాఖ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, జెసిఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, పట్ట ఠాగూర్, కనపల అరవింద్, తోట భార్గవ్ ఎంపీడీవో బి. మధుసూదన్ రావు, పి.డిలు క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు హాజరుకాక ఆడుదాం ఆంధ్ర ఆలస్యం



**రావికమతం, జనవరి 10, మేజర్న్యూస్:** క్రీడాకారులు నిర్దేశించిన సమయానికి రాకపోవడంతో ఆడుదాం ఆంధ్ర పాటల పోటీలు ఆలస్యంగా ప్రారం భమయ్యాయి. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల స్థాయి లో క్రికెట్ పోటీలు నిర్వహించేందుకు నిర్ణయించారు. సచివాలయ స్థాయిలో గెలిచి న 16 జట్లను మండల స్థాయిలో పోటీలకు తరలి రావాలని ముందుగా సమాచా రం అందించారు. మొట్టమొదట పోటీ జెడ్. బెన్నవరం సచివాలయ జట్టుతో చి నపాచిల సచివాలయ జట్టు ఆడాల్సి ఉంది మధ్యాహ్నం 12 అవుతున్నప్పటికీ చిన పాచిలి జట్టు రాకపోవడంతో నిర్వాహకులు పోటీలను ఆలస్యంగా ప్రారంభించారు.

# వైసీపీ గెలుపే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కార్పొరేటర్లు దృష్టిసారించాలన్నారు. రాజకీయంగా పార్టీ అధిష్టానం ఏ వ్యక్తికైతే ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తారో... ఆ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందని వైవీ సుబ్బారెడ్డి స్పష్టంచేశారు. అభ్యర్థి ఎంపిక విషయంలో అధిష్టానం నిర్ణయమే శిరోధారమన్నారు. కార్పొరేటర్లందరూ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టిసారించి.. వాటిని పూర్తిచేయించడం ద్వారా పార్టీకి మంచిపేరు తీసుకొనిరావాలన్నారు. అభివృద్ధి అస్త్రం ద్వారా ఆయా వార్డుల్లోని ప్రజలను వైసీపీ పట్ల ఆకర్షితులను చేయాలన్నారు.

విశాఖ దక్షిణం, గాజువాక కార్పొరేటర్లకు క్లాస్!

విశాఖ దక్షిణం, గాజువాక నియోజకవర్గం పరిధిలో వున్న కార్పొరేటర్లకు వైఎస్సార్సీపీ ప్రాంతీయ సమన్వకర్త వైవీ సుబ్బారెడ్డి క్లాస్ తీసుకున్నారు. పార్టీ అధిష్టానం ఎంపిక చేసిన అభ్యర్థుల గెలుపునకు పనిచేయాల్సిందేనని ఆయన స్పష్టంచేశారు. పార్టీ అదేశాలను ధిక్కరిస్తే... భవిష్యత్లో పార్టీ తీసుకొనే కఠిన నిర్ణయాలను తీసుకోవాల్సి వుంటోందని ఆయన మరోమారు స్పష్టంచేశారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పార్టీ గెలుపునకు కృషిచేయాలని పేర్కొన్నారు.

'దక్షిణం' సమీక్షకు ముగ్గురు దుమ్మా..!

విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్పై తిరుగుబాటు చేసిన కార్పొరేటర్లలో ముగ్గురు కార్పొరేటర్ల బుధవారం జరిగిన సమావేశానికి దుమ్మాకొట్టారు. సమీక్షలో పాల్గొన్న కార్పొరేటర్లందరూ పార్టీ ప్రతిపాదించే అభ్యర్థికి మద్దతుగా నిలుస్తామని తీర్మానం చేశారు. కాగా.. వాసుపల్లిని వ్యతిరేకించిన కార్పొరేటర్లు మాసిపోగు మేరీ జోన్స్, బిపిన్ జైన్, అప్పలకొండ(కొండమ్మ) హాజరుకాగా.. అసంతృప్తి వర్గానికి నాయకత్వం వహించిన కార్పొరేటర్లు ఉరికిటి నారాయణరావు, చెన్నా జానకిరామ్, వైసీపీ మద్దతు ప్రకటించిన స్వతంత్ర కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావులు వైవీ సుబ్బారెడ్డి ఏర్పాటు చేసిన సమావేశానికి దుమ్మా కొట్టారు. సాక్ష్యాత్తు విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి ఏర్పాటు చేసిన సమావేశానికి గైర్హాజరు కావడం పట్ల, ఆయన ఆ ముగ్గురు కార్పొరేటర్లపై సీరియస్ అయినట్టు తెలుస్తోంది.

# షాపింగ్ కోసం నగరానికి క్యూ!

(మొదటి పేజీ తరువాయి)

జోరందుకుంది. దాదాపు అన్ని దుకాణాల్లోనూ పెద్ద ఎత్తున వ్యాపారం జరుగుతోంది. రూ. కోట్లలో బట్టలోనే వ్యాపారం జరుగుతోందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

బ్రాండెడ్ దుస్తులకే డిమాండ్...!

ఈ సారి యువత బ్రాండెడ్ దుస్తుల కోసం ఎగబడుతున్నారు. అందుకోసం ప్రత్యేకంగా ముస్తాబైన దుకాణాల కోసం ఎంపిక చేసుకుని మరీ వెళుతున్నారు. బట్టల దుకాణాలు నగరంలో ఎక్కడ బడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. డాబా గార్డెన్స్ రోడ్డు, రైల్వే స్టేషన్ రోడ్డు, జగదాంబ, బుల్లయ్యకాలేజీ మార్గాల్లో రోడ్లపైనే కొన్ని చోట్ల బట్టలు అమ్మకాలు జరుగుతున్నాయి. అయితే అక్కడి వ్యాపారం అక్కడే జరుగుపోతున్నప్పటికీ బ్రాండెడ్ దుకాణాలు మాత్రం ఈ సారి కళకళలాడుతున్నాయి. సిరిపురం, వీఐపీ రోడ్డు, అశీలుమెట్ట సిరిపురం రోడ్డు, రామ్నగర్ వంటి ప్రాంతాల్లో ఉన్న బ్రాండెడ్ దర్శనమి స్తున్నాయి. నగరంలోని వస్త్ర దుకాణాల్లో బ్రాండెడ్ వస్త్రాలను విక్రయిస్తున్నప్పటికీ ఎక్స్క్లూజివ్ షోరూంలలో ఆఫర్లు ఎక్కువగా ఉంటున్నాయని యువత ఆ వైపు వెళుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే యువత అయితే షాపింగ్ మాల్స్కే ప్రయారిటీ ఇస్తున్నారు.

# రా..కదలి రా సభాస్థలి ఏర్పాట్లు ప్రారంభం



**అరకులోయ, జనవరి 10, మేజర్న్యూస్:** అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రానికి సుమారు 6కిలోమీటర్ల దూరంలో ఉన్న జైపూర్ జంక్షన్ వద్ద రా... కదలిరా సభాస్థలి ఏర్పాట్లు మొదలయ్యాయి. అరకులోయ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సివేరి.దొన్నుదొర ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. జైపూర్ జంక్షన్ సమీపాన ఉన్న గిరిజన రైతుల పట్టాభూమిలో టిడిపి సమన్వయకర్త సివేరి.దొన్నుదొర భూమి పూజ చేసి సభాస్థలి ఏర్పాట్లకు బుధవారం శ్రీకారం చుట్టారు. నియోజకవర్గం పరిధిలోని అనంతగిరి, అరకులోయ, డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు, ముచ్చంగిపుట్ మండలాలకు చెందిన సీనియర్ గిరిజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తుడుం.సుబ్బారావు, కిల్లో.బలరాం,గిడ్డంగి.రామ్మూర్తి, వెచ్చంగి.కొండయ్య, కొర్ర. దన్నేరావు, భాస్కరరావు, పెట్టెలి. దాసుబాబు, ఎల్.చిన్ని, వి.లక్ష్మణ్, జన్ని. అప్పారావు, పాంగి. సుబ్బారావు, కిలో.జగన్, కిలో. కుమార్, సంతోష్ కుమార్, కోటి,గోవర్ధన్, రవి, త్రినాథ్, కిలో.నాగరాజు, సురేష్, చిట్టిబాబు, కొర్ర.నాగరాజు, దామోదర్, సుబ్బారావు, కిల్లో.చంద్రశేఖర్ ఏర్పాట్లు చేస్తున్నారు. రా... కదలిరా సభాస్థలి ఎంపిక, ఏర్పాట్లను రాజానగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి. వెంకటేష్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలో ఈనెల 20వ తేదీ శనివారం నిర్వహించనున్న రా... కదలిరా సభలో తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు నిర్వహించనున్న భారీ సభలో ఓటర్లను ఉద్దేశించి చంద్రబాబు నాయుడు సుదీర్ఘంగా ప్రసంగిస్తారని టిడిపి శ్రేణులు చెబుతున్నారు. ఈ సందర్భంగా మండలంలోని మాడగడ పంచాయతీ, చంపగుడ గిరిజన గ్రామంలో బుధవారం నిర్వహించిన ఓశుభ కార్య క్రమంలో పాల్గొనేం దుకు వెళు న్న సమన్వయకర్త సివేరి.దొన్ను దొర మార్గమ ధ్యంలో కొద్దిసేపు విలేకరు లతో మాట్లాడారు. టిడిపి అధిష్టానం సూచనల మేర కు ఈనెల 20వ తేదీ శని వారం నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ రా... కదలిరా సభను విజయవం తం చేయాలని ఆయన కోరారు. టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సభకు రానున్న నేపథ్యంలో భారీగా శ్రేణులు, ప్రజలు తరలిరావాలని ఆయన పి లుపునిచ్చారు. సభకు సుమారు 50వేల మంది ప్రజలు హాజరవుతారని అంచనా వేసి అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇక్కడ జరిగే గర్జనతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పునాదులు కదులుతాయని సివేరి.దొన్నుదొర అభిప్రాయపడ్డారు.

## గాలి కుంటు వ్యాదికి నివారణ ఒక్కటే మార్గం
### - పశుసంవర్ధక శాఖ అధికారి ప్రసాద్



**రావికమతం, జనవరి 10, మేజర్న్యూస్:** పశువులకు సోకే గాలి కుంటి వ్యాధికి మందులు లేవని నివారణ ఒకటే మార్గం అని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి ప్రసాద్ తెలియజేశారు. మండలంలో వివిధ గ్రామాల్లో బుధవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువులకు గాలికొండి వ్యాధి సోకిన యెడల నోటి నిండా గిట్టలలో బొబ్బలు 30 మేత మేయలేని స్థితికి చేరుకుంటాయన్నారు. దీని నుంచి బయటపడేందుకు ప్రతి ఒక రైతు పెంపుడు పశువులకు ఎట గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏడి పుష్ప పాల్గొన్నారు.

## వైసీపీలోకి 25 టిడిపి కుటుంబాలు చేరిక
### - పిఎసిఎస్ అధ్యక్షులు తీళ్ళ శివ నాయుడు ఆధ్వర్యంలో
### - ఎమ్మెల్యే జోగారావు సమక్షంలో



**పార్వతీపురం, జనవరి 10, మేజర్న్యూస్:** పార్వతీపురం నియోజకవర్గంలో రోజురోజుకీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుంది. రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు నియోజ కవర్గం ప్రజల పట్ల చూపిస్తున్న చొరవ వేరసి వైసీపీలోకి వలస బాటపడు తున్నారు. అందులో భాగంగా బుధవారం ఎమ్మెల్యే అలజంగి సమక్షంలో పిఎసి ఎస్ అధ్యక్షులు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తిళ్ల శివుని నాయుడు ఆధ్వర్యంలో పార్వతీపురం మండలం వెంకంపేట పంచాయతీ గ్రామానికి చెందిన 25 తెలుగుదేశం కుటుంబాలు వైఎస్ఆర్సిపి తీర్థం పుచ్చుకున్నాయి. వారందరికీ ఎమ్మెల్యే సాదరంగా పార్టీలో ఆహ్వానించి రాబోయే రోజుల్లో పాత కొత్త నాయకత్వం తేడా లేకుండా అందరికీ సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆయా కుటుంబాల అర్హతలు న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.శివుని నాయుడు మాట్లాడుతూ పార్టీ పట్ల ఎమ్మెల్యే చేస్తున్న కృషికి ఆకర్షితులై 25 కుటుంబాలు పార్టీలో చేరడం సంతోషంగా ఉందని అన్నారు.కొత్తగా పార్టీ తీర్థం పుచ్చుకున్న కుటుంబాలు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు గ్రామంలో శివుని నాయుడు చేస్తున్న సేవలకు ఆకర్షితులమై మా ఈ కుటుంబాలకు భవిష్యత్తులో న్యాయం జరుగుతుందని నమ్మకంతో తెలుగుదేశం పార్టీ నుండి విడిపోయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## జనంలోకి జనసేన కార్యక్రమం



**వి మాడుగుల, జనవరి 10, మేజర్న్యూస్:** మాడుగుల మండలం గొటివాడ అగ్రహారంలో జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ ఇంటింటికి వెళ్లి జనసేన నూతన సంవత్సర క్యాలెండర్ను అందించారు. రానున్న ఎన్నికల్లో మాడుగుల నియోజకవర్గంలో జనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా సంయుక్త కార్యదర్శి రొబ్బా మహేష్, మండల జనసేన నాయకులు గద్రెడ్డి శివాజీ, గొటివాడ అగ్రహారం నాయకులు ఆర్లి అంజిబాబు, ఆర్లి సురేష్, కొండపల్లి మాతాజీ , మజ్జి శివ, ఆర్లి నగేష్, రాము కుమార్, సాయి, నానాజీ, నాయుడు, నూకరాజు, గాంధీ కుమార్, వెంకటేష్, అమ్మజి, పార్వతమ్మ, అప్పారావు, శ్రీను, గణేష్, గంగునాయుడు, అప్పారావు, అచ్యుతరావు, నాగరాజు, శివ, శ్రీనివాస్, కాంతారావు వరాహమూర్తి, వరహాలనాయుడు, దాసరి అచ్యుతరావు, మాతాజీ బంటు నాగరాజు అంజి, మంచాల శివ, సంతోష్నాయుడు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రతో పెరిగిన
# జగన్మోహన్ రెడ్డి మైలేజ్
### విప్ ధర్మశ్రీ తనయుడు సూర్య



**రావికమతం, జనవరి 10, మేజర్ న్యూస్:** ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలతో యువకులలో జగన్మోహన్ రెడ్డి పై మైలేజ్ పెరిగిందని ప్రభుత్వ విప్ ధర్మ శ్రీ తనయుడు కరణం సూర్య తెలిపారు. మండలంలో మత్సవాని పాలెం గ్రామంలో యువతతో సమావేశం అయ్యేందుకు బుధవారం వచ్చిన ఆయన కాసేపు నేటి దినపత్రిక సూర్య విలేఖ రితో మాట్లాడారు గడచిన కొన్ని రోజులుగా నియోజక వర్గంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలన. తండ్రి ధర్మశ్రీ నాయకత్వంపై ఆరా తీస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో పక్కా ఇల్లు మంజూరై నిర్మించుకున్న వాటికి బకాయిలు ప్రస్తుత ప్రభుత్వం చెల్లించలేదని పలువురు తన వద్ద ఆవేదన వ్యక్తం చేశారన్నారు వీటికి కూడా బిల్లు చెల్లిస్తే పార్టీ మైలేజ్ ఇంకా పెరిగి ఉండేదని ఆయన అభిప్రాయపడ్డారు నవరత్నాలు ప్రతి ఒక్కరికి అందుతు న్నాయని వీటిలో వివక్షత లేదని తనకు తెలియజేస్తూ జగన్మోహన్ రెడ్డిని పొగడ్తల తో ముంచు తున్నారని తెలిపారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం వలన యువతలో జోష్ పెరిగి ముఖ్యమంత్రి పై అభిమానం పెంచుకున్నారని గుర్తించే నన్నారు సచివాలయ వ్యవస్థ గ్రామ వాలంటీర్ చే పెన్షన్ పంపిణీ ఇంటింటికి రేషన్ పంపిణీ పథకాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు ఇవన్నీ పాజిటి వ్ అయితే. చోడవరం నుంచి నర్సీపట్నం వెళ్లే బి ఎన్ రోడ్డు గోతులతో శిథిలావ స్థకు చేరుకోవడం పట్ల ఏ గ్రామం వెళ్లిన ప్రజలు ఒకింత కఠినంగానే ఉన్నార ని వివరించారు రోడ్డు పూర్తి కాకపోవడం ఒక్కటే తమకు మైనస్ గా ఉం దని విచారం వ్యక్తం చేశారు ఇ విషయాలను తండ్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

## గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా సెక్రటరీ



**డుంబ్రిగుడ, జనవరి 10, మేజర్‌న్యూస్:**- మండల కేంద్రంలోని స్థానిక జిల్లా శాఖ గ్రంథాలయంలో బుధవారం ఆ శాఖ జిల్లా కార్యదర్శి వెంకటరావు సందర్శించి గ్రంథాలయ నిర్వహణ పనితీరుపై రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆయన తనిఖీ చేపట్టారు. గ్రంథాలయ నిర్వహణ సక్రమంగా ఉండటంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో అనేక రకాలైన కాంపిటేటివ్ ఉద్యోగానికి సంబంధించిన పుస్తకాలతో పాటు వివిధ ఉన్నత విద్యకు సంబంధించిన పుస్తకాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రధానంగా గ్రంథాలయాలు సామాన్య, మధ్యతరగతికి చెందినవారు ఉన్నత చదువుల కోసం ఉన్నతస్థాయి ఉద్యోగుల కోసం ప్రయత్నించే వారికి గ్రంథాలయాలు చాలా ఉపయోగపడతాయని చెప్పారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు సంబంధించి అన్ని రకాల కాంపిటేటివ్ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని ,వీటిని ప్రతి ఒక్క నిరుద్యోగ యువత సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ శాఖ అధికారిని ఎస్ సునీత ,ఓ ఎస్ కే సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు పాడేరులో స్పందన

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**పాడేరు, జనవరి 10:-మేజర్ న్యూస్** :రేపు శుక్రవారం జిల్లాలో జరుగనున్న జగనన్నకు చెబుదాం స్పందన ప్రత్యేక కార్యక్రమం పాడేరు ఐటిడిఎ సమావేశ మందిరంలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం అనివార్య కారణాల వల్ల స్పందన రద్దయిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో రేపు తేదీ 12.01.24 శుక్రవారం పాడేరు లో జరుగనున్న స్పందనకు ప్రజలు హాజరై వారి సమస్యలను ఫిర్యాదు రూపంలో అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఆరోజు జరగనున్న స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ ఉదయం 10.00 గంటలకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

## దింసా నృత్యం చేస్తూ అంగన్వాడీల ఆందోళన



**డుంబ్రిగుడ, జనవరి 10, మేజర్‌న్యూస్:**-సమస్యల పరిష్కరించాలని అంగన్వాడీ కార్మికులు చేపడుతున్న సమ్మె 30వ రోజుకు చేరుకుంది .ఈ సందర్భంగా అంగన్వాడీ కార్మికులు ,హెల్పర్లు మండల కేంద్రంలోని హైవే రోడ్డు యూనియన్ బ్యాంక్ జంక్షన్ వద్ద బుధవారం గిరిజన సంప్రదాయమైన గిరిజన సంప్రదాయమైన నృత్యాన్ని ప్రదర్శిస్తూ కార్మికులు వినూత్న రీతిలో ఆందోళన కొనసాగిస్తూ ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్మికులు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య క్రీడాకారాలను వెలికి తీయడమే వైసీపీ లక్ష్యం



**డుంబ్రిగుడ, జనవరి 10, మేజర్‌న్యూస్:**-. ఎంతో నైపుణ్యం కలిగి మారుమూల గ్రామాల్లో ఉన్న నైపుణ్య క్రీడాకారులను బయటికి తీయడమే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపడుతుందని స్థానిక ఎంపీపీ ఈశ్వరి జడ్పిటిసి సిహెచ్ జానకమ్మ చెప్పారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడారంగంలో ప్రోత్సహిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనే అన్నారు. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడరంగంలో మంచి నైపుణ్యత సాధించి బహుమతులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనందరావు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, సర్పంచ్ రామ్మూర్తి, జడ్పిటిసి శ్రీరాములు, నాయకులు గోపాల్, సింహాచలం, తదితరులు పాల్గొన్నా

## తుమ్మపాలలో మండల స్థాయి ఖోఖో పోటీలు

### ప్రారంభించిన ఎంపిపి గొర్లి సూరిబాబు



**అనకాపల్లి రూరల్, జనవరి 10, మేజర్ న్యూస్:** మండలంలోని తుమ్మపాల మేజర్ పంచాయతీ కోకో గ్రౌండ్లో ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి ఖోఖో క్రీడా పోటీలను బుదవారం మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహిస్తుందని చెప్పారు. క్రీడాకారులు స్నేహ భావంతో పోటీలలో గెలుపే లక్ష్యంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, వాలుంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభకు తరలి వెళ్లిన పేట టీడీపీ నాయకులు



పాయకరావుపేట జనవరి 10 మేజర్ న్యూస్.తుని నియోజకవర్గంలో జరుగుతున్న రా కదిలి రా తెలుగుదేశం పిలుస్తుంది భారీ బహిరంగ సభకు పాయకరావుపేట టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు మరియు పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో పాయకరావుపేట నుంచి టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పల్లా విలియం కేరి,భాస్కర్ చౌదరి, లెక్కల గోవిందు,గుల్లా నాగరాజు,వేములపూడి అప్పారావు,దుర్గాప్రసాద్,ఆది తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో భీమిలి పత్రికా విలేకరులకు ఘన సన్మానం



భీమునిపట్నం, జనవరి 10, మేజర్ న్యూస్ :భీమునిపట్నం పాత్రిక విలేకరులకు జనసేన సీనియర్ నాయకులు గుడివాడ.కిరణ్ కుమార్ ఘన సన్మానం చేసి ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం నాకి ముఖ్యఅతిథిగా పీరుపల్లి రామ్మోహన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాని మార్చే సమర్థ ఒక విలేఖరికి ఉందన్నారు. ప్రతి యువ నాయకుడు సమాజాన్ని మంచి కోరే పనులు చేయాలన్నారు. జనసేనకుడు గుడివాడ కిరణ్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీ బలోపేతనకై కృషి చేశానన్నారు. నేను ఏ సమస్యపై స్పందించిన నన్ను గుర్తించేలా చేసిన పత్రిక విలేకరులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీకి చేసిన సేవను గుర్తించి భీమిలి జనసేన ఇన్చార్జి పంచకర్ల సందీప్ భీమిలి రూరల్ మండల జనసేన పార్టీ ప్రెసిడెంట్ ఇస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. పార్టీకి కష్టపడిన ప్రతి ఒక్కరిని జనసేన గుర్తిస్తుందని అందుకు నేనే నిదర్శమని అన్నారు,వచ్చిన ప్రతి విలేకరులకు దుస్సలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండల కో ఆర్డినేటర్ లు, వార్డ్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. సతీష్,రాజు,శ్రీను మాట్లాడుతూ మేము పదేళ్లుగా పార్టీలో కష్టపడి పని చేస్తున్నందుకు మా అందరి సమక్షంలో కిరణ్ కు మండల ప్రెసిడెంట్ పదవి ఇస్తాను అని హామీ ఇచ్చినందుకు సందీప్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలియజేశారు. పత్రికా విలేఖరులు విలువైన సూచనలు జన సైనికులకు తెలియజేశారు.

# స్వర్ణకారులకు అండగా నేనున్నాను

### ప్రోత్సహించి అసరా కల్పించేందుకు కృషి చేస్తా

### - బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి



అనకాపల్లి రూరల్, జనవరి 10, మేజర్ న్యూస్: అనాదిగా కుటుంబ వృత్తులు పైన ఆధారపడిన స్వర్ణకారులు, విశ్వబ్రాహ్మణులకు అండగా నేనున్నానని, వారిని ప్రోత్సహించి అసరా కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి బైరా అన్నారు. బుధవారం నేటి దిన పత్రిక సూర్యతో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో కుటుంబ వృత్తులను కాపాడుకోవాలి, ఆదుకోవాలి అన్నారు. కార్పొరేట్ షాపులు రావడం వల్ల వీరికి డిమాండ్ తగ్గి ఉపాధి దొరకడం లేదన్నారు. తక్కువ వడ్డీతో రుణ సదుపాయం, సబ్సిడీతో పనిముట్లు అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. స్వర్ణకారులకు కార్పొరేట్ సొసైటీలను ఏర్పాటు చేసి తయారు చేసిన ఆభరణాలు సమిష్టిగా కార్పొరేట్స్ షాపులకు పోటీగా ఉండటానికి వ్యాపార అవకాశాలు కల్పించాలని అన్నారు. నైపుణ్యం పెంచుకోవడానికి కంప్యూటర్ ద్వారా డిజైన్లు, శిక్షణ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వమే ఎగ్జిబిషన్లు నిర్వహించాలని అన్నారు. పోలీసులు, టాక్స్ డిపార్ట్మెంట్ వారి నుంచి చట్టబద్ధమైన రక్షణ కల్పించాలన్నారు. ప్రభుత్వ భాగస్వామ్యంలో జ్యువలరీ పార్క్ ఏర్పాటు చేసి తయారీ సౌకర్యాలు కల్పించి, పెట్టుబడి పెట్టి, అంతర్జాతీయ, జాతీయ మార్కెటింగ్ ద్వారా స్వర్ణకారులు సమిష్టిగా వస్తువులు తయారు చేసి దేశ విదేశాలకు ఎగుమతులను ప్రోత్సహించాలి అన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆన్లైన్ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేసి స్వర్ణకారులు, విశ్వబ్రాహ్మణులు తయారుచేసిన వస్తువులు ప్రపంచ వ్యాప్తంగా అమ్ముకోవటానికి అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. విశ్వబ్రాహ్మణలకు పెన్షన్, ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అభరణాల తయారీ వృత్తికి అనుసంధానంగా ఐటిఐ ఏర్పాటు చేసి ఆధునిక విద్యా పద్ధతులు శిక్షణ చేయాలి. ప్రభుత్వ పరమైన కొనుగోళ్లు కార్పొరేట్ షాపు దగ్గర కాకుండా స్వర్ణకారులు దగ్గర ప్రత్యక్షంగా కొని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. స్వర్ణకారులు దగ్గర కొన్న అభరణాలు వస్తువులకు జీఎస్టీ లో టాక్స లోని కొంత మినహాయింపు ఇవ్వడం ద్వారా వీరిని ప్రోత్సహించవచ్చునని ఆయన వివరించారు

# తీవ్రతరమైన పెదగంగవరం రైతుల ఆందోళన

- దేవరాపల్లిలో వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపిన రైతులు
- రోజంతా ఉద్రిక్తత వాతావరణం
- చర్చలు జరిపిన రెవెన్యూ, పోలీస్ అధికారులు
- సమస్య పరిష్కారానికి ట్రైబల్ వెల్ఫేర్ అధికారుల హామీతో ఆందోళన విరమించిన రైతులు



**దేవరాపల్లి, జనవరి 10, మేజర్‌న్యూస్ :** తమకు దక్కాల్సిన హక్కులను కాలరాస్తూ.. అన్నదాతలపై ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు చేస్తున్న వేధింపులు మానుకోవాలని పెదగంగవరం గ్రామ అన్నదాతలు గత మూడు రోజులు క్రితం చేపట్టిన ఆందోళన తీవ్రతరమయ్యింది. మా తాత ముత్తాతల కాలం నుంచి వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న 300 మంది కుటుంబాలను ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు వేధింపుల కారణంగా రోడ్డున పడ్డాయని 2/70 చట్టం ప్రకారం తమకు దక్కవలసిన హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం, జీనబాడు పంచాయతీ, పెద గంగవరం గ్రామ రైతులు నిరసన దీక్షలకు దిగారు. నిరసన దీక్షలు చేపట్టిన అన్నదాతలను కనీసం సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో బుధవారం అన్నదాతల ఆందోళన కార్యక్రమం తీవ్రస్థాయికి చేరింది. గ్రామానికి ఆనుకొని ఉన్న మండల కేంద్రం దేవరాపల్లిలో పదిమంది రైతులు వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసనకు దిగారు. తక్షణమే తమ సమస్యలు పరిష్కరించకపోతే ఆత్మహత్యలే శరణ్యమని హెచ్చరించారు.మరి కొంతమంది రైతులు పెట్రోల్ క్యాన్ తో గ్రామ రామాలయంలోకి వెళ్లి తాళం వేసి నిర్బంధించుకున్నారు. దీంతో రైతుల ఆందోళన ఉద్రిక్తత వాతావరణ నడుమ రోజంతా సాగింది. దేవరాపల్లి తహసిల్దార్ ఎం. లక్ష్మి, సీఐ కుమారస్వామి, ఎస్ఐ డి. నాగేంద్ర వాటర్ ట్యాంకు ఎక్కి నిరసన చేస్తున్న రైతులను కిందకి దిగి తమ సమస్యలు చెప్పుకోవాలని కోరారు. ఏళ్ల తరబడి తమ సమస్యలు అధికారులకు చెప్పుకున్న పరిష్కారం కాలేదని, ఉన్నతాధికారులు వచ్చి తమ సమస్యలు పరిష్కరించేంతవరకు వాటర్ ట్యాంక్ దిగి రామని ఆందోళన కారులు తగేసి చెప్పారు. చివరకు రెవిన్యూ,పోలీస్ అధికారులు చేసేదేమీ లేక ఈ సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. వారి సూచన మేరకు పెదగంగవరం వెళ్లిన రెవిన్యూ,పోలీస్ అధికారులు రైతులతో చర్చలు జరిపారు. ఆందోళన కారులు చేస్తున్న సమస్యను పరిశీలించి న్యాయం చేస్తానని పాడేరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శర్మ హామీ ఇవ్వడంతో పెదగంగవరం రైతులు నిరసన దీక్షలను ఎట్టకేలకు విరమించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ రైతు సంక్షేమ సంఘం నాయకులు కోటాన వెంకటరమణ, కోటాన అక్కు నాయుడు, తోటదేముడు, కొట్టాన రాము, మిడతాడ శ్రీను, అప్పలనాయుడు, సోమినాయుడు, గవిరెడ్డి దేవుళ్ళు, గుల్లిపల్లి అర్జున తదితరులు పాల్గొన్నారు.

# స్కూళ్లు,కాలేజీలు సంక్రాంతి సెలవులు పాటించాల్సిందే

### - సిఆర్పిఎఫ్ కన్వీనర్ గట్రెడ్డి కొండలరావు

**దేవరాపల్లి, జనవరి 10 మేజర్‌న్యూస్** :సంక్రాంతి పండుగ సెలవుల్లో భాగంగా రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల ప్రైవేటు, కార్పొరేటు స్కూళ్లు ఈ 18 వరకు, అలాగే ఇంటర్మీడియట్ కళాశాలలు 17వ తేదీ వరకు సెలవులు పాటించాల్సిందేనని అనకాపల్లి జిల్లా సిఆర్పిఎఫ్ డివిజన్ కన్వీనర్ సభ్యులు గట్రెడ్డి కొండలరావు(జీకే) అన్నారు. మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఈ సంక్రాంతి సెలవుల్లో కుటుంబ సభ్యులంతా ఈ పండుగను ఒకే వేదికగా చేసుకోవడం, సుదూర ప్రాంతాల ప్రయాణాలతో బంధువులు, రక్త సంబంధీకుల మమతాను రాగాల మధ్య ఎంతో సందడిగా ప్రణాళికతో చేసుకుంటారని అన్నారు. ఇటువంటి సంప్రదాయ పండగ సెలవులను కాదని పదో తరగతి, ఇంటర్మీడియట్‌విద్యార్థులకు యాజమాన్యాలు ప్రత్యేక తరగతుల నిర్వహణపేరిట మానసికంగా వేధిస్తే ఆంధ్ర రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చూస్తూ ఊరుకోబోదని అన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖాధికారులకు, ఇంటర్మీడియట్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసినట్టు తెలిపారు. ఈ సెలవులు అమలు చేయడంలో ఎవరికీ ఎటువంటి మినహాయింపులు ఉండబోవని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలు, కమిషన్ సూచనలుపాటించని స్కూళ్లు, కాలేజీల గుర్తింపు రద్దుతో పాటు క్రిమినల్ చర్యలకు సిఫారసులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. వీటిపై ఫిర్యాదులుంటే మెయిల్ కు పంపిస్తే సత్వర చర్యలు చేపడతారని కొండలరావు అన్నారు.

# జగన్ పాలనలో విప్లవాత్మకమైన అభివృద్ధి

### - డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

### - దేవరాపల్లిలో రెండో రోజు అదే జోష్ తో గడపగడపకు



దేవరాపల్లి, జనవరి 10 (మేజర్ న్యూస్) : సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో విప్లవాత్మకమైన అభివృద్ధి సాగుతుందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు.మండల కేంద్రం దేవరాపల్లి సచివాలయం -2 పరిధిలో రెండవ రోజు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి అదే జోష్ తో పర్యటించారు. ఇంటింటికి తిరిగి ప్రతి లబ్ధిదారుడికి జగన్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించి, ప్రజలను పేరుపేరునా పలకరించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం జగన్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం ముందుకు సాగుతుందన్నారు. రెండవ రోజున ఏకధాటిగా సుమారు 6 గంటలు విరామం లేకుండా 970 గృహాలను సందర్శించారు. మంచినీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్లు, పలు రకాల సమస్యలు తెలుసుకుంటూ ప్రతి గడపకు తిరుగారు. ప్రతి ఇంటికి లక్షల వరకు లబ్ధి చేకూర్చడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, 3000 పెన్షన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, సర్పంచ్ సబ్బరవు పెంటమ్మ, ఒహాచలం నాయుడు, లలితా నాయుడు, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, మండల, గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆశయాలు సాధనే లక్ష్యం

### – అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్

అనకాపల్లి రూరల్, జనవరి 10, మేజర్ న్యూస్: వైఎస్ఆర్ ఆశయాలు సాధనే లక్ష్యంగా కార్యకర్తలు, అభిమానులు జగనన్న ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ అన్నారు.అనకాపల్లి మండలంలో గల కూండ్రం, వేట జంగాల పాలెం, సంపతిపురం, తమ్మయ్యపేట, సుందరయ్యపేట గ్రామాలలో ఆయన బుధవారం పర్యటించి వివిధ పరిచయ వేదికల్లో పాల్గొన్నారు. కూండ్రం గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైసీపీ అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద్ అధ్యక్షతన ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శం



పాతపట్నం జనవరి 10 మేజర్‌న్యూస్: :సచివాలయ ప్రారంభోత్సవం లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి.ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శమని పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు.మండలం లోని పెద్ద లోగిడి గ్రామ పంచాయతీ సచివాలయాన్ని బుధవారం ఆమె రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం జననేత జగనన్న తోనే సాధ్యపడుతుందని, అందుకు ప్రతీ గ్రామంలో సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలే నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ అధ్యక్షులు ఎం శ్యామ్ సుందర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎం పి పి దొర సావిత్రమ్మ, జె ఎస్ సి కన్వీనర్ ఏనుగు తల సూర్యం, ఎం పి టి సి దువ్వార జోగారావు, సర్పంచులు డాక్టర్ చిన్నారావు, పనుకు మోహనరావు, తూలుగు ప్రవీణ్ కుమార్, శిష్ట తులసి నాయుడు,బైపోతు అప్పల రాజు, మండల వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు గోకవలస రాము, సి హెచ్ సి డైరెక్టర్ మజ్జి వరదరాజు, నీలమణిదుర్గ ఆలయకమిటీ మెంబర్ పడ్డ నేతాజీ తో పాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది కన్వీనర్లు గృహ సారధులు వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గైర్హాజరు అయిన అధికారులపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయండి



నక్కపల్లి(మేజర్ న్యూస్) మండలంలో మండల పరిషత్ సమావేశాలకు కొన్ని ప్రభుత్వ శాఖల అధికారుల గైర్హాజరు కావడంపై ఎంపీటీసీ సభ్యులు పలువురు ధ్వజమెత్తారు.ఎంపీపీ ఏనుగుపల్లి రత్నంఅధ్యక్షతన బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సభకు హాజరైన వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల కొంత మంది అధికారులు హాజరు కాకపోవడంతో పాటు మరి కొందరు ఆయా విభాగాల దిగువ స్థాయి సిబ్బందిని పంపించడంపై న్యాయంపూడి ఎంపీటీసీ ఆకేటి గోవిందరావు సహా పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరైన అధికారులపై ఈరోజే తగు చర్యలకు తీర్మానం చేసి జిల్లా ఆ కలెక్టరు నివేదించాలని సభ్యులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం నూతనంగా చేపట్టినభూ రీ సర్వే పనులు పూర్తయిన గ్రామాల్లో పూర్తిస్థాయిలో రైతులకు రైతు యాజమాన్య హక్కు పాస్ పుస్తకాల మంజూరుకు అధికారం యంత్రాంగం సత్వర చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైసిపి నాయకులు వీసం రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.పెద తీనార్లలో అటవీశాఖకు సంబందించిన 128 సర్వే నెంబరులో రా సుమారు మూడు ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై గా రెవిన్యూ అధికారులు స్పందించి ఆక్రమిత భూమిని సర్వేచేయించడం ద్వారా రహదారిని కాపాడాలని ఆ గ్రామ ఎంపీటీసీ సభ్యుడు మేరుగ నాగేశ్వరరావు కోరారు. ఉపమాక గ్రామ పంచాయతీకి డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించాలని ఆ గ్రామ సర్పంచ్ ప్రగడ వీరబాబు రెవిన్యూ ' అధికారులను విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా ఉద్దండపురం గ్రామంలో36మంది లబ్దిదారులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి మంజూరు పత్రాలు ఇచ్చినప్పటికీ నేటికీ స్థలాలు కేటాయించలేదని ఆ గ్రామ సర్పంచ్ పొడకట్ల వెంకటేశ్వరరావు ఈ సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, ఎంపీడీఓ వి. శ్రీనివాస్, తహసీల్దార్ ఎస్.వి.అంబేద్కర్, మండల పరిషత్తు పరిపాలాధికారి డి. సీతారామరాజు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు, వేంపాడు, గొడిచెర్ల పీఏసీఎస్ వర్సన్ ఇంచార్జిలు అయినంపూడిమణిరాజు,పాడకట్ల పాపారావు సహా సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు,పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తాడితూరు గ్రామంలో 'ప్రజా వేదిక' బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం



భీమునిపట్నం రూరల్, జనవరి 10, మేజర్ న్యూస్ : భీమిలి నియోజకవర్గం పరిధి భీమిలి మండలం తాడితురు పంచాయతీ, తాడితూరు గ్రామంలో భీమిలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు డిఏఎన్ రాజు అధ్యక్షతన భీమిలి నియో జక వర్గం ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు ముఖ్య అతిథిగా పాల్గొని బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీఅని ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ పంచి పెట్టి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో గురించి వివరంగా చెప్పి వారందరినీ సమావేశపరిచి ప్రజావేదికలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పథకాల గురించి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక చేయబోయే మంచి పనుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో . ఈ కార్యక్రమంలో వారితోపాటు భీమిలి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు, ఎక్స్ సర్పంచ్ అల్లు చిన్నయ్య, మాజీ ఎంపీటీసీ కోణాల వెంకటరమణ, మాజీ సర్పంచ్ కొమర రాము, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి రమణ, కాయల మహేష్, కోణాడ పేర్రాజు, శీరపు గౌరీ శంకర్, గురుబిల్లి అప్పారావు, వాసుపల్లి కూర్మారావు, జనసేన గ్రామ అధ్యక్షులు పల్లంటి అప్పలరాజు, హేమంత్, టిడిపి యువ నాయకులు పారుపల్లి సంతోష్ కుమార్, చింతపల్లి సాయి, గురుబిల్లీ రమణ, భవిరిశెట్టి సురేష్ కొండపు సంతోష్, కొండపు కొండ గురుబిల్లి రమేష్ తదితర తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## లీడ్ ఛాంపియన్‌షిప్స్ విజేతల వెల్లడి




విశాఖపట్నం: భారతదేశంలోని అతిపెద్ద స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్, జనవరి 7వ తేదీన బెంగళూరులో జరిగిన గ్రాండ్ ఫినాలే ఈవెంట్‌లో లీడ్ ఛాంపియన్‌షిప్స్ 2023 విజేతలను ప్రకటించింది. కమ్యూనికేషన్, క్రిటికల్ థింకింగ్ సహకారం వంటి 21వ శతాబ్దానికి అవసరమైన నైపుణ్యాలు నిర్మించ టంతో పాటుగా చిన్న పట్టణాల నుండి విద్యార్థులకు వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి మరియు జీవితంలో విజయం సాధించడానికి అవసరమైన విశ్వాసాన్ని పెంపొందించడానికి అవకాశాన్ని అందిస్తూ లీడ్ ఈ పోటీలను నిర్వహించింది. భారతదేశంలోని 3000 కంటే ఎక్కువ లీడ్ ఆధారిత పాఠశాలల నుండి అందిస్తున్న ప్రతిష్టాత్మకమైన జాతీయ-స్థాయి వేదిక, లీడ్ ఛాంపియన్‌షిప్స్ నిలిచింది.లీడ్ ఛాంపియన్‌షిప్‌లు 2023 లో విశా ఖలోని భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి ఎల్ ధ్రువిక ఆర్యనా, ఇం గ్లీష్ ఛాంప్స్ జూనియర్ విభాగంలో, విజయవాడ ఫ్యూచర్‌పాత్ హై స్కూల్ కి చెందిన సోనమ్ పాల్ ఇంగ్లీష్ ఛాంప్స్ సీనియర్ విభాగంలో ఫైనలిస్ట్‌గా నిలి చారు. వీరితోపాటు పలు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు విజేతలుగా ప్రకటించబడ్డారు.

## 'రా...కదలిరా'.బహిరంగ సభకు తరలివెళ్లిన శ్రేణుల

### అరకుపార్లమెంటుఅధికార ప్రతినిధిసత్తిబాబు ఆధ్వర్యంలో తరలినవెళ్లిననాయకులు



**గరుగుబిల్లి,జనవరి10,మేజర్ న్యూస్:**ప్రభుత్వం అనుసరిస్తు న్న ప్రజా వ్యతిరేక విధానాలపై బుధవారం విజయనగరంజిల్లా బొబ్బిలిలోతెలుగుదేశం పార్టీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన రా.... కదలిరా...బహిరంగ సభకు మండలంనుండి తెలు గుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. రా..కద లిరా నినాదంతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబా బునాయుడు బొబ్బి లిలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు.ఈమేరకు రా కదలిరా బహిరంగ సభకు మండలమునుండి అరుకు పార్లమెంటు తెలుగుదే శంపార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ(సత్తిబాబు) ఆధ్వర్యంలో కండేన బలరాము నాయుడు,అక్కేన నారాయ ణరావు,తదితరనాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో తరలి వెళ్లారు.వచ్చేసార్వత్రిక ఎన్నికల సమరంలో ఉమ్మడి విజయనగరం,పార్వతీపురం మన్యం జిల్లాలోని శాసనసభ నియోజక వర్గాలను కైవసం చేసుకోవాలన్న గట్టిపట్టుదల తో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యం లో పలు కార్యక్రమాలను నిర్వ హిస్తున్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి పింఛన్ అందజేత

### వాలంటీర్‌ను అభినందించి నసర్పంచ్ భాగ్యలక్ష్మి



**గరుగుబిల్లి, జనవరి10, మేజర్‌న్యూస్:** అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి వాలంటీరు బుధవారం ఉదయం వృద్ధాప్య పింఛన్ ను అందజేశారు.మండల పరిధి లోని గిజబ గ్రామానికి చెందిన మరడాన రామినాయుడు అనారోగ్య కారణంగా విజయ నగరంలోని ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. ఈవిషయం తెలుసుకున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు మండల శంకరరావులు పింఛన్ అందజేసేందుకు చర్యలు చేపట్టారు.ఈమేరకు వాలంటీర్ సామల మేరీ ద్వారా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రామినా యుడుకు వృద్ధాప్య పింఛన్ ను అందజేశారు. ఆస్పత్రికివెళ్ళి పెన్షన్ అంద జేయడంపట్ల వాలంటీర్ మేరీని సర్పంచ్ భాగ్యలక్ష్మి అభినందించారు.

## క్రీడాకారుల ఉజ్వల భవిత కోసం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు

### ఎంపీపీరామారావు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు వెల్లడి
### పండగవాతావరణంలోఆటల పోటీలుప్రారంభం



గరుగుబిల్లి,జనవరి10,మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంత క్రీడాకా రుల ఉజ్వల భవిష్యత్తు కోస మే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంతటి మహాక్రీడా యజ్ఞా న్ని తలపెట్టారని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,ఉమ్మడి జిల్లాల జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ మరి శర్ల బాపూజీనాయుడులు అన్నారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండలస్థాయి ఆడుదాంఆంధ్ర క్రీడాపోటీలను బుధవారం ప్రారంభించారు. ముందుగా మండల పరిధిలోని ఆయా గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసు కున్నారు.అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీపీ రామా రావు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీ నాయుడులు మాట్లాడుతూ "ఆడుదాంఆంధ్ర"ఆటల పోటీ లు కీడాచరిత్రలో అతిపెద్ద మైలురాయి అని ఈసందర్భం గాపేర్కొన్నారు .ఆడుదాంఆంధ్ర క్రీడా పోటీలు మొక్కుబడిగా కాకుండా క్రీడాకారులను గుర్తిం చి అంతర్జాతీయ క్రీడాకారులు గా తయారు చేయడమే లక్ష్యం గా నిర్వహించడం జరుగుతుం దన్నారు.జగన్మోహన్ రెడ్డి ఏదై నా చెబితే కచ్చితంగా చేస్తారని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ప్రస్తుతం ఉరుకుల పరుగుల దైనందిన జీవితంలో దేహదా రుఢ్యం శారీరక వ్యాయామం ఎంతో అవసరమన్నారు.ప్రతి భావంతులైన క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను నిర్వ హించ డం జరుగుతుందన్నా రు.గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యం తో ఈపోటీలను నిర్వహించ దం జరుగుతుందని పేర్కొ న్నారు.ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఓ ప్రభాకర్,స్థానిక సర్పంచ్ కలి శెట్టి ఇందుమతి, ఎంపీడీవో జి పైడితల్లి,కార్యాల య ఏవో నాలి అర్జునరావు, గులిపల్లి ప్రవీణ్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల శ్రీరాములు నాయుడు,జాగాన తిరుపతి రావు(ముద్దు) మూడడ్ల అప్పా రావు,పాల్గొన్నా రు.

## క్రీడాకారులతో కబడ్డీ ఆడిన ఎంపీపీ, జడ్పీ వైస్ చైర్మన్

**గరుగుబిల్లి, జనవరి10, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న ఆడుదాంఆంధ్ర ఆటల పోటీలు ప్రారంభోత్సవం చేసిన మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,ఉమ్మడిజిల్లాల జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడులు క్రీడాకారుల్లో ఉత్సాహం నింపా రు.ఈమేరకు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో అయిన బుధవారం గరుగు బిల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠ శాల ఆవరణలో కబడ్డీ, షటిల్ బ్యాడ్మెంటన్ పోటీ లను నిర్వ హించారు.ఎంపీపీ రామారా వు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీ నాయుడులు కొద్దిసేపు కబడ్డీ ఆడుతూ క్రీడాకారుల్లో ఉత్సా హంనింపారు.అదేవిధముగా మండల స్థాయిలో విజేతలు గానిలిచిన టీములు కురుపా నియోజకవర్గ స్థాయిలో జరిగే ఆడుదాం ఆం ధ్ర ఆటల ఎంపీపీ రామా రావు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు తెలిపా రు.

## జనసేన పార్టీ కండువా కప్పుకున్న నెల్లిమర్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు




**విజయనగరంటౌన్ జనవరి10, మేజర్‌న్యూస్:**నెల్లిమర్ల నియోజకవర్గంలో అంతకంతకు ప్రజాదరణ పొందుతున్న జనసేన పార్టీ, జనసేన తీర్థం పుచ్చుకుంటున్న వైసీపీ నాయకులు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో యువజన నాయకుడుగా పనిచేస్తున్న రవ్వ నాని గారు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వచ్చాక ఎటువంటి అభివృద్ధి జరగలేదు మరియు రాష్ట్రంలో జరుగుతున్న కక్షపూరిత రాజకీయాలను సహించలేక ప్రస్తుత పరిస్థితులపై విసుగు చెంది పార్టీ నుంచి విడిపోయారు. అదే క్రమంలో రాష్ట్రంలో జనసేన పార్టీకి ఉన్న ప్రజాధరణ చూసి, పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి మరియు నెల్లిమర్ల నియోజకవర్గంలో శ్రీమతి లోకం మాధవి నిత్యం ప్రజాక్షేమం కోసం పాటుపడుతున్న విధానము, రైతులకు పేదలకు మాధవి ఇచ్చే హామీలు , యువతకి ప్రాధాన్యత మొదలగు విషయాలు నచ్చి శ్రీ రవ్వ నాని బుధవారం తన అనుచర గణం తో నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ శ్రీమతి లోకం మాధవి ఆధ్వర్యంలో నెల్లిమర్ల మండలం రామతీర్థం జంక్షన్లో ఏర్పాటు చేస్తున్న ఆత్మీయ సమావేశంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. లోకం మాధవి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి చేసిన వాగ్దానాలు ఎలా విఫలం అయ్యాడో , అలాగే చీకటి జీవోలు తీసుకొచ్చి ఈరోజు అంగన్వాడీలనే ఎస్మా చట్టం ద్వారా ఎలా ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. ఇళ్ల పట్టాల మీద మోసాలు అభివృద్ధికి నోచుకోని నగర పంచాయతీ పారిశుద్ధ్యం, త్రాగునీరు, రోడ్డు అవస్థలు నవరత్నాలు అని చెప్తే రాష్ట్ర ప్రజల్ని ఏ విధంగా నయవంచన చేస్తున్నాడు అందరికీ తెలిసిన విషయమేనన్నారు. జనసేన తెలుగుదేశం ప్రభుత్వం వస్తే కచ్చితంగా యువతకు ఉద్యోగ అవకాశాలకు పెద్ద పీట వేస్తామని అలాగే చేతివృత్తులను ప్రోత్సహిస్తామని రైతుల్ని పేదలని ఆర్థికంగా చూస్తే అభివృద్ధి పరుస్తామన్నారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనసేన పార్టీ నాయకులు జన సైనికులు వీర మహిళలు హాజరయ్యారు

## ఓటర్ల సవరణ కోసం అందిన దరఖాస్తులను 17వ తేదీ లోగా డిస్పోజ్ చేయాలి

### జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరంబ్యూరో జనవరి 10, మేజర్‌న్యూస్:**ఓటర్ల సవరణ కోసం అందిన దరఖాస్తులను ఈ నెల 17వ తేదీ లోగా డిస్పోజ్ చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. అయితే ఓటర్లు ఆన్లైన్ ద్వారా ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో పొలిటికల్ పార్టీల ప్రతినిధుల తో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కు అందిన ఫిర్యాదులన్నిటికీ వెంటనే సమాధానాలు పంపాలని డి.ఆర్.ఓ కు సూచించారు. ఎన్నికలు జరిగే వరకూ స్వీప్ కార్యక్రమాలు జరుపుతామని, ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రతినిధులు పాల్గొని ఓటరు చైతన్యం కోసం తగు సలహాలు అందించాలన్నారు. బి.ఎల్.ఓ ల నుండి ఈ.ఆర్.ఓ ల వరకూ వారి పాస్ వర్డ్ లను ఎవ్వరికీ షేర్ చేయకూడదని, వారే స్వయంగా ఆపరేట్ చేయాలని, లేని యెడల శిక్షల కు గురి అవుతారని స్పష్టం చేశారు.ఈ నెల 3 నుండి 9 వ తేదీ వరకు వారం లో ఫారం 6, 7,8,ల కోసం మొత్తం 4321 దరఖాస్తులు అందాయని తెలిపారు. వీటిని ఈ నెల 17 లోపల డిస్పోజ్ చేయాలని ఈ ఆర్ ఓ లకు తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ అనిత, ఈ ఆర్ ఓ లు వెంకటేశ్వర రావు, సుధా రాణి, దొర, నూకరాజు, వై.సి.పి నుండి రొంగలి పోతన్న, బి.ఎస్.పి నుండి సోములు తదితరులు పాల్గొన్నారు

## పబ్లిక్ కుళాయిలను ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి



**విజయనగరం బ్యూరో జనవరి 10,మేజర్‌న్యూస్:** నగరంలోని 25వ డివిజన్ వసంత విహార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన 7 పబ్లిక్ కొళాయిలను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించారు. బుధవారం కుళాయిల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయనకు వసంత విహార్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కాలనీవాసులు ఘనంగా స్వాగతం పలికారు. శాలువలు కప్పి పూలమాలలతో సత్కరించారు. కాలువల ప్రారంభోత్సవం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాలు, వార్డు పర్యటనలలోనూ వసంత విహార వాసులు కుళాయిలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ దృష్టికి తెచ్చారన్నారు. వెంటనే అవసరమైన పబ్లిక్ కులాయిలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు. దీంతో ఈరోజు వాటిని ఏర్పాటు చేసి ప్రారంభించి ప్రజా వినియోగంలోకి తీసుకొచ్చామన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా వసంత విహార్ లో ఈరోజు నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అక్కడికి వచ్చిన రోగులకు ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. తొలివిడత ఆరోగ్య సురక్ష శిబిరాలు విజయవంతం కావడంతో రెండో విడత మరి కొన్ని ప్రాంతాలలో ఏర్పాటుచేసి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ చేపట్టేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు యడ్ల రాజేష్, బలివాడ కాశీపతిరావు, పార్వతి, సుజాత, మురళి తదితరులు పాల్గొన్నారు

## తోటపల్లి ఆలయ నిర్మాణముకు విరాళము అందజేత

### భట్లభద్రకుచెందినలక్ష్మిలక్ష రూపాయలుఅందజేత...
### ట్రస్ట్ బోర్డు చైర్మన్ సత్యనారా యణసమక్షంలోవిరాళం అందజేత

**గరుగుబిల్లి,జనవరి10, మేజర్‌న్యూస్:** తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణము నిమిత్తం జిఎంవలస మండలం బట్లభద్ర గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధురాలు ఓలేటి లక్ష్మి బుధవారం లక్షరూపా యలు విరాళమును అంద జేశా రు.ఈమేరకు తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ కు ఈవిరాళమును అం దించారు.ఈసందర్భంగా విరాళం అందజేసిన దాత లక్ష్మి మాట్లా డుతూ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణముకు విరాళం ఇవ్వడం నాపూర్వ జన్మ సుకృ తంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి, కోదండరామస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మర్రాపు సత్యనారాయణ,మేనేజింగ్ ట్రస్టీ డి ధనుంజయరావు, ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ పారినా యుడు,దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు,పోలి రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా



### ప్రారంభమైన మండల స్థాయి క్రీడాపోటీలు
### గుర్లలో పోటీలను ప్రారంభించిన జెడ్‌పి చైర్మన్
### తొలిరోజు 1273 పోటీలు

**విజయనగరంబ్యూరో, జనవరి 10, మేజర్‌న్యూస్:** ఆడుదాం ఆంధ్రా పోటీలు జిల్లాలో ఉత్సాహభరిత వాతావరణంలో జరుగుతున్నాయి. యువత ఈ పోటీల్లో పెద్ద ఎత్తున పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికే గ్రామ స్థాయి పోటీలు ముగియగా, బుధవారం నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. సచివాలయ స్థాయిలో గెలుపొందిన జట్లు మండల స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాయి. తొలిరోజు పలుచోట్ల క్రికెట్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటెన్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాల్టీలు, 27 మండలాల్లో ఈ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, అక్కడికి అన్ని గ్రామాల నుంచి జట్లను రప్పించి పోటీలను నిర్వహిస్తున్నారు. క్రీడా మైదానాలవద్ద త్రాగునీరు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. భోజన సదుపాయాన్ని కల్పించారు. మైదానాలవద్ద టెంటులను ఏర్పాటు చేశారు. క్రీడాపోటీల మస్కట్‌ను ప్రదర్శించారు. క్రీడా సామగ్రితో పాటు పాల్గొంటున్న క్రీడాకారులకు టీ షర్టులను కూడా ప్రభుత్వం అందజేసింది. మొదటి రోజు మండలాలు, మున్సిపాల్టీలు కలిపి 1273 పోటీలను నిర్వహించారు. వీటిలో కబడ్డీ క్రీడలో 238 పోటీలు, ఖోఖో 199, క్రికెట్ 182, వాలీబాల్ 343, బ్యాడ్మింటెన్ క్రీడలో 311 పోటీలు జరిగాయి. మండల స్థాయి పోటీల్లోని విజేతలు, నియోజకవర్గ స్థాయి పోటీల్లో తలపడతారు. పలుచోట్ల ప్రజాప్రతినిధులు పోటీలను ప్రారంభించగా, ఎంపిడిఓలు, మండల స్థాయి అధికారులు ఈ పోటీలను పర్యవేక్షించారు.గుర్లలో పోటీలను ప్రారంభించిన జెడ్‌పి చైర్మన్ గుర్ల మండలంలో మండల స్థాయి పోటీలను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రారంభించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్‌పి చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వం ఈ పోటీలను నిర్వహిస్తోందని చెప్పారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని, తమలోని క్రీడా నైపుణ్యానికి పదును పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి శీర అప్పలనాయుడుతోపాటు బెల్లాన బంగారునాయుడు, పొట్నూరు సన్యాసినాయుడు, కెవి సూర్యనారాయణరాజు తదితర ప్రముఖులతోపాటు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బాలాజీ విద్య సంస్థల సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర

**విజయనగరం టౌన్, జనవరి 10,మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా గజపతి నగరం నియోజకవర్గం మరుపల్లి బాలాజి విద్య సంస్థలు ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ వై ఎస్ ఆర్ సీ పి జిల్లా అధ్యక్షులు లిమజ్జి శ్రీనివాస రావు(చిన్న శ్రీను)కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర స్థానిక బలాజీ పాలిటెక్నిక్ కళాశాల నిర్వాహకులు రెడ్డి చంద్రశేఖర్,పావని ఆధ్వర్యంలో బుధవారంనాడు ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు .ఈ సందర్భంగా వారి ఆహ్వానం మేరకు కార్యక్రమానికి విచ్చేసిన సిరి సహస్రకు విద్యార్థులంతా పువ్వులు చల్లి ఘన స్వాగతం పలికారు. అక్కడ ఏర్పాటు చేసిన తప్పిటగూళ్ళు కోలాటాలతో కళాశాల మొత్తం ఊరేగించారు. ఆమెను విద్యార్థులంతా ఆప్యాయంగా పలకరించారు , సిరి సహస్ర కూడా వారితో మమేకమయ్యారు, అక్కడ వేసిన భోగి మంటలు, కోలాటాలు,దింసా నాట్యాలతో విద్యార్థులు అలరించారు . ఈ సందర్భంగా సిరి సహస్ర మాట్లాడుతూ, విద్యార్థులతో ఇలా సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు, తాను ఒక విద్యార్థిగా మారిపోయి విధ్యార్థులతో ఆనందంతో సరదాగా రోజంతా గడిపారు



## పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చడమే ముఖ్యమంత్రి లక్ష్యం



**విజయనగరం రూరల్, జనవరి 10,మేజర్‌న్యూస్:** పేదలకు సొంతటి కలను నెరవేర్చడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పునరుద్ఘాటించారు.బుధవారం నగరంలోని లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. సారిక లేఔట్ లో జరిగిన కార్యక్రమంలో 527 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేసారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని, లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అద్దులు చెల్లించలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సొంత ఇంటి నిర్మాణాన్ని చేపట్టేందుకు అవసరమైన ఇళ్ల పట్టాలను ఉచితంగా మహిళల పేర్ల పైన అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో తాను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు 15 వేల పట్టాలను అందజేశానని, ప్రస్తుతం 30 వేల పట్టాలను అందించామని చెప్పారు. ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం లక్షా ఎనభై వేల రూపాయలు సహాయం అందజేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ పథకాలను పూర్తి పారదర్శకంగా అవినీతి రహితంగా అందిస్తున్నట్లు చెప్పారు. సచివాలయ, వాలంటరీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల చెంతకే నేరుగా ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వాటిని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందిస్తూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా కృషిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. నగర మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేస్తూ స్వగృహ ప్రాప్తి కల్పిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభినందనీయులని అన్నారు. నగరం ఎంతో అభివృద్ధి చెందిందని అనేక ప్రాంతాలు సుందరంగా తీర్చిదిద్దబడ్డాయని అన్ని సౌకర్యాలు మెరుగుపడ్డాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ ప్రసాదరావు, ఫ్లోర్ లీడర్ ఎస్ వివి రాజేష్, వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు, హౌసింగ్ కమిటీ సభ్యులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు

## వైఎస్సార్ మండల మహిళా అధ్యక్షురాలుగా నడిపెన శశి భార్గవి.



**విజయనగరం రూరల్ జనవరి 10,మేజర్‌న్యూస్:**మండలంలో పార్టీ బలోపేతా నికి మహిళల సహకారం అవసరమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అభిప్రాయం వ్యక్తం చేశారు.మండల వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలుగా శశి భార్గవి నియమితులయ్యారు. ఈ మేరకు ఈరోజు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి స్వగృహంలో నిర్వహించిన మహిళా సదస్సులో ఆమెను అధ్యక్షురాలుగా ప్రకటించారు. దీంతో మహిళల్లో ఆనందం వ్యక్తం అయింది. శశి భార్గవికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ రాజకీయాలలో మహిళా చైతన్యం మరింతగా పెరగాలని అన్నారు. మహిళా కమిటీలను ఏర్పాటు చేసి తద్వారా అన్ని గ్రామాలలో పర్యటించి మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయాలని చెప్పారు. మహిళలను రాజకీయాల పట్ల ఆకర్షితులను చేయాలన్నారు సభ్యత్వాలను విరివిగా పెంచాలని సూచించారు. శక్తి యుక్తి ఉన్న విద్యావంతులైన మహిళలు పార్టీకి మద్దతుగా నిలిచే విధంగా చూడాలన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సహకారం అందించాలని చెప్పారు. మండల పార్టీ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షలు వ్యక్తం చేశారు.శశి భార్గవి మాట్లాడుతూ తనకు మండల పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా ఎంపిక చేసిన కోలగట్ల డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. తన పై ఉంచిన బాధ్యతను ఒమ్ము చేయకుండా నిరంతరం పార్టీ శ్రేయస్సు కోసం కష్టపడి పని చేస్తానన్నారు. పార్టీ విధానాలను మహిళల్లో పూర్తిగా అర్థమయ్యే రీతిలో వివరిస్తూ పార్టీకి మద్దతుగా నిలిచే విధంగా చైతన్యం తీసుకువస్తానన్నారు. మండలంలో వైసిపి మరింత బలోపేతం అయ్యేందుకు అవసరమైన కృషి చేస్తానన్నారు. మండల పార్టీ నాయకులతో మమేకమవుతూ వారి సలహా సూచనలతో పార్టీ వైభవానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాస రావు, వివిధ గ్రామాల సర్పంచులు, మహిళలు పాల్గొన్నారు.

## అండగా మాతృభూమి సేవా సంఘం



గంట్యాడ జనవరి 10(మేజర్ న్యూస్): మండలం లోని నరవ గ్రామం ఏ ఎం జీ కోలానికి చెందిన నరవ సరోజినీ అనే దివ్యంగురాలకి తోపుడు బండి కావాలని ఇశ్రాయేలు మాతృభూమి సేవా సంఘం దృష్టిలో పెట్టగానే స్పందించినా సంఘం కార్యదర్శి ఐ గోపాలరావు ఎస్ డి ఏ ఫౌండేషన్ అధ్యక్షులు సుదీర్ మాతృభూమి సేవా సంఘం సభ్యులు సహకారం తో జిల్లా స్వచ్ఛంద సంస్థలు కోలని పెద్దలు సమక్షంలో ఈ రోజు తోపుడు బండి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐ ఆర్ డి స్ సంస్థ అధ్యక్షులు చిక్కాల చిన్నమ్మలు మాట్లాడుతూ ఎక్కడ ఎవ్వరు ఏటువంటి కష్టం అని చెప్పిన వెంటనే స్పందిస్తూ అని స్వచ్ఛంద సంస్థలను ఒక్క వేదికగా ఏర్పాటు చేసి సహాయం చేస్తున్న మాతృభూమి సేవా సంఘం అందరికి ఆదర్శం అన్నారు ఈ కార్యక్రమం లో స్పందన దివ్యంగుల సమాజం సేవా సంఘం అధ్యక్షులు కందివలస సురేష్ మాట్లాడుతూ ఎస్ డి ఏ ఫౌండేషన్ అధ్యక్షులు సుదీర్ దివ్యంగులా కోసం చేస్తున్న సేవలు అమోఘం జిల్లాలో ఉన్న అనేక స్వచ్ఛంద సంస్థల కలయికతో జిల్లా ప్రజలకు సేవా చేయడంలో మాతృభూమి సేవా సంఘం చొరవ అభినదనీయం అన్నారు ఈ కార్యక్రమం లో జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి పాండ్రకి సంతోష్ కుమార్,పిళ్ళా హరీష్ బాబు, డేవిడ్ తదితరులు పాల్గున్నారు

## 30 రోజులుగా అంగన్వాడీలు ధర్నా



**కురుపాం, జనవరి 10, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని కురుపాం మండల కేంద్రంలో 30 రోజులుగా అంగన్వాడీలు ధర్నాను ఉధృతం చేస్తున్నారు ప్రభుత్వం ఎస్మా ప్రయోగించినప్పటికీ ఎట్టి పరిస్థితులను వెనక్కి తగ్గకుండా కురుపాం ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీలు సమ్మె ఉధృతం చేశారు. జీతాలు పెంచాల్సిందేనని తేల్చి చెప్పారు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తమను అవమానపరుస్తూ కాలయాపన చేయడం దానితో పాటుగా రోడ్డు మీదకు సమ్మె చేసేలా ప్రయత్నాలు ప్రభుత్వమే చేసిందని చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పోషిస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం కనికరించకుండా ఇలాంటి ఉద్యోగాలు తొలగించే ప్రక్రియను సరైనది కాదని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా యూనియన్ అధ్యక్షురాలు సరళ కుమారి అన్నారు. ప్రభుత్వము వెంటనే స్పందించి తమను గుర్తించి జీతాలు పెంచి సరైన నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సరోజ ప్రాజెక్టు కార్యదర్శి, భవాని ,జి.రాగిణి, లక్ష్మి, పి కృష్ణవేణి ,డి రత్నం, ఎం మీనాక్షి ,ఎస్ సులోచన, భాగ్యలక్ష్మి, ప్రతిభ ,గీతశ్వరి తో పాటు అంగనవాడి వర్కర్లు ఆయాలు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య



**చీపురుపల్లి, జనవరి 10, మేజర్ న్యూస్:** ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మమహత్యకు పాల్పడ్డా డు. పట్టణంలోని జి అగ్రహారానికి చెందిన కోట్ల నవీన్ (25) బుధవారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకు న్నాడు. నవీన్ వైన్ షాప్ లో విధులు నిర్వహిస్తున్నాడు. అయితే గత కొద్దరోజులుగా ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్నట్టు మృతిడి స్నేహితులు తెలిపారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంగన్వాడీ కార్మికుల సమ్మె మరింత ఉధృతం



**బాడంగి, జనవరి 10, మేజర్‌న్యూస్:** స్థానిక మెయిన్ రోడ్డుపైబాడంగి అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో గల బాడంగి తెర్లాం మండలాల అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ అంతా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ చేస్తున్న సమ్మె 30వ రోజు కూడా కొనసాగించారు బుధవారం ఈ సమ్మె శిబిరంలో అంగన్వాడీ కార్మికులంతా 30 ఆకారంలో కూర్చొని నిరసన తెలిపారు సిఐటియు జిల్లా సెక్రెటరీ తమ్మినేని సూర్యనారాయణ సిఐటియు మండల నాయకులుఎ సురేష్ బాడంగి మండలం అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు సిహెచ్ రమణమ్మ తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలు కు క్రమేపిని పని భారమును పెంచిందని కానీ పనికి తగ్గ వేతనమును ఇవ్వడం లేదని కావున ప్రభుత్వం తక్షణం స్పందించి కనీస వేతనం 26 వేల రూపాయిలు కు పెంచాలని జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని గ్రాడ్యుటి కల్పించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అంగన్వాడీ కార్యకర్తలకు వర్తింపజేయాలని తదితర అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లన్నీ ప్రభుత్వం పరిష్కారం చేయాలని వారంతా డిమాండ్ చేశారు న్యాయమైన అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్లన్నీ ప్రభుత్వం పరిష్కారం చేసేంతవరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని వారు విలేకరులకు తెలిపారు

# సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ ఉద్దేశ్యం

### - ఎమ్మెల్యే కడుబండి

**కొత్తవలస, జనవరి 10, మేజర్‌న్యూస్:** సాంప్రదాయ క్రీడల్లో ప్రోత్సహించడమే ప్రభుత్వ ఉద్దేశం అని ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు అన్నారు ఈ మేరకు ఆయన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాటు చేసుకున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను మేజర్ పంచాయతీ పరిధిలో గల బలిఘట్టం గ్రామ సమీపంలో ఉన్న ప్రగతి డిఫెన్స్ కళాశాలలో ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భముగా క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడు తూ. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో వాలీబాల్ కబడ్డీ క్రికెట్ షటిల్ బ్యాట్మెంటన్ కోకో ఐదు రకాల క్రీడా పోటీలు ఉంటాయని పోటీలు క్రీడాకారులలో ఉన్న నైపుణ్యం వెలికి తీసేందుకు ఉపయుక్తకరంగా నిలుస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. యువత జీవితంలో చదువు, క్రీడలు రెండు కళ్ళలాంటివని, అందుకనే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్టుగానే, విద్యార్థుల్లో దాగున్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని నింపి, మెరుగైన క్రీడా సమాజం నిర్మాణానికి పునాది లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలన్నారు. యువత ఆరోగ్యంగా, ఆనందంగా ఉండటానికి, వారి ఫిట్నెస్ ను పెంపొందించుకునేందుకు రూపొందించిన కార్యక్రమం ఆడుదాం ఆం ధ్ర అని, ఇదే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు ఈ మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లాస్థాయిలో ఆడి వారి ఆటలను మెరుగుప



రుచుకోవచ్చని వారికి ప్రోత్సాహ బహుమతులు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే క్రీడల పండుగలో గ్రామాల్లో ఉండే ప్రతిభ బయటపడేందుకు మంచి అవకాశమన్నారు. తద్వారా లభించిన స్ఫూర్తితో యువతకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచాలనే ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ను ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై పద్మజ.ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ. మాజీ ఎంపీపీ గొరపల్లి శివ. వైస్ ఎంపీపీ కర్రి శ్రీను. మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు వ్యాయామ ఉపాధ్యాయుని కృష్ణంరాజు తుమ్మకపెల్లి సర్పంచ్ విరోతి కొండలరావు. కాటకాపల్లి సర్పంచ్ కృష్ణ. చెల్లయ్య. బలిఘట్టం నాయుడు. అనిల్. మాధవరావు. ఎంకన్నపాత్రుడు పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గత అర్ధరాత్రి మద్యం అక్రమ విక్రయాలు?

### ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డ ఆటో

**వంగర, జనవరి 10, మేజర్‌న్యూస్:** మంగళవారం నాడు అర్ధరాత్రి మండలంలో గల మడ్డువలస బ్రాందీ షాపు నుంచి అందులో పనిచేస్తున్న వ్యక్తి అర్ధరాత్రి 250 బ్రాందీ సీసాలను నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు విక్రయించినట్లు తెలిసింది.మడ్డువలస షాపు నుండి ఈ అక్రమ మద్యం ను గ్రామాలకు తరలించినట్లు తెలిసింది.అర్ధరాత్రి 12 గంటలు సమయంలో ఈ బ్రాందీ షాపు నుంచి ఈ 250 మద్యం సీసాలును అక్రమంగా అర్ధరాత్రి విక్రయిస్తుండటాన్ని తెలుసుకొన్న ఎక్సైజ్ అధికారులు మాటువేసి పట్టుకొన్నారు. మడ్డువలస గ్రామానికి చెందిన బూరాడ సురేష్ ఆటోతో ఈ మద్యం సీసాలు తరలిస్తుండగా, ఎకైజ్ అధికారులు కు పట్టుబడ్డారు.పట్టుబడ్డ బూరాడ సురేష్ ను, ఆటోతో సరుకును ఎక్సయిజ్ అధికారులు స్వాధీనం చేసుకొని,సురేష్ ను కష్టడీలోకి తీసుకొన్న ట్లు సమాచారం.అయితే అక్రమంగా అర్ధరాత్రి ఈ మధ్యమ సీసాలను విక్రయించిన వ్యక్తి పేరును గోప్యంగా ఉంచుతున్నట్లు సంభందిత అధికారుల వ్యవహరిస్తున్న తీరు తెన్నులు పై అనుమానాలు వ్యక్తం కాక తప్పటం లేదు. మడ్డువలస బ్రాందీ షాపు నుంచి మద్యం సీసాలను అధికరేట్లు కు విక్రయిస్తూ సంక్రాంతి పండగ సందర్భంగా అనేక గ్రామాలకు తరలిస్తు న్నట్లు తెలిసింది.గత కొన్ని రోజులుగా ఈ విధంగా అక్రమ వ్యాపారం చేస్తున్నప్పటికీ



సంబంధిత అధికారులు కానీ,ఎవ్వరూ పట్టించు కొకపోవటం తో వారి ఇష్టా సారంగా నిబంధనలను తుంగలోకి తొక్కి అందులో పనిచేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఈ అక్రమ మద్యం బాటిళ్లు అమ్మకాలు,తదితర వాటిపై రాజాం ఎక్సైజ్ సీఐ శ్రీధర్ ను సంప్రదించగా తరువాత చెబుతాను,అంటూ సమాచా రాన్ని ఇవ్వకుండా దాట వేస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి గా బుడితి అప్పలనాయుడు

**పాలకొండ, జనవరి 10, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బూడిద అప్పలనాయుడు ఎన్నుకోబడ్డారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 18వ మహాసభలు రాజమండ్రి పట్నంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నరు .ఈ మహాసభల లో జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య సమక్షంలో జరిగిన మహాసభ రాష్ట్ర నూతన సమితిని ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా పి రామచంద్రయ్య, గుజ్జల ఈశ్వరయ్య(అధ్యక్షులు), కె.కాటమయ్య(వర్కింగ్ ప్రెసిడెంట్), కె.వి.వి.ప్రసాద్(ప్రధాన కార్యదర్శి) బుడితి అప్పలనాయుడు (కార్యదర్శి) లతోపాటు 13 మందితో కార్యదర్శివర్గం, 21 మందితో రాష్ట్ర కార్యవర్గం, 57 మందితో రాష్ట్ర సమితిని ఎన్నుకోవడం జరిగింది. మహాసభలో 35 తీర్మానాలను ఆమోదించి రానున్న కాలంలో కార్యాచరణ చేపడతామని మహాసభ ప్రకటించింది. ఈ మహాసభకు రాష్ట్ర నలుమూలల నుండి 400 మంది ప్రతినిధులు హాజరు కాగా పార్వతీపురం మన్యం జిల్లా నుండి హాజరైన ప్రతినిధులు రాష్ట్ర సెక్రటరీగా ఎన్నికైన బుడితి అప్పలనాయుడు కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో గురుబిల్లి అప్పలనాయుడు,బుక్కపట్నం వెంకటరమణ,మజ్జి అచ్యుతరావు తదితరులున్నారు.




## విజయనగరం

### రా..కదలి రా.. బహిరంగ సభకు తరలి వెళ్లిన టిడిపి నేతలు



**కొత్తవలస, జనవరి 10, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లాలోని పర్యటనలో భాగంగా బొబ్బిలి పట్టణంలో జరగనున్న రా కదలిరా బహిరంగ సభకు కొత్తవలస మండల కేంద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి శృంగవరపు కోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో బుధవారం 30 కారులలో శృంగవరపుకోట నియోజకవర్గంలోని శృంగవరపుకోట కొత్తవలస జామి లక్కవరపుకోట వేపాడ ఐదు మండలాల నుంచి రాష్ట్ర స్థాయి నుండి గ్రామ వరకు గల వివిధ హెూదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి బుధవారం విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా బొబ్బిలి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బేబినాయన ఆధ్వర్యంలో జరుగుతున్న రా..కదలి రా..! బహిరంగ సభకు టీడీపీ నాయకులు, బహిరంగ సభకు భారీగా బయలుదేరి వెళ్లడం వెళ్లారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, శృంగవరపుకోట నియోజకవర్గంలోని ఎస్.కోట, వేపాడ, ఎల్.కోట, కొత్తవలస, జామి మండలాల నుండి మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపిటీసీలు, సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, పార్టీ ముఖ్య నేతలు, రాష్ట్ర స్థాయి నుండి గ్రామ వరకు గల వివిధ హెూదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత మరియు తదితరులు పాల్గొన్నారు.

### కీర్తిశేషులు తెంటు భారతీ కి శ్రద్ధాంజలి

#### జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు,ఎమ్మెల్యే శంబంగి



**బాడంగి, జనవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలోని కోడూరు గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలును పోత్సహించి కనుమరుగు అవుతున్న గ్రామీణ ప్రాంత కళలను గుర్తించి పోటీలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు లు అన్నారు. కీర్తిశేషులు ఎంపీటీసీ తెంటు భారతీ జ్ఞాపకార్థం గా బుధవారం మండలం లోని కోడూరు గ్రామం స్వర్ణ భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాటం సాంస్కృతిక పోటీలు కు వారు ముఖ్య అతిధులుగా హాజరైనారు ముందు గా గ్రామ నాయకులు,యువత ఆహ్వానం మేరకు పోటీలు ప్రారంభోత్సవానికి విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మరియు ఎమ్మెల్యే శంబంగి కి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోగి గౌరి, ఎంపీపీ ప్రతినిధి తెంటు మధుసూదనరావుజడ్పీటీసీ పెద్దింటి రామారావు, సర్పంచ్ బోగి జ్యోతి,ఉప సర్పంచ్ రెడ్డి కృష్ణ,మాజీ జడ్పిటిసిసర్పంచ్ తెంటు నారాయణరావు,జెసిఎస్ కన్వీనర్ మరిపి శంకర్రావు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## పార్వతీపురం

### జేఎస్ వైద్య సేవలు వినియోగించుకోవాలి

- దీర్ఘకాలిక రోగులకు డ్రగ్ స్టోర్లో మందులు అందుబాటు
- రాష్ట్ర సెకండరీ హెల్త్ సంచాలకులు వెంకటేశ్వర్



**పార్వతీపురం, జనవరి 10, మేజర్‌న్యూస్:** జగనన్న ఆరోగ్య శిబిరాల్లో అందుతున్న వైద్య సేవలను పట్టణ గ్రామీణ ప్రాంత వివిధ సమస్యలతో రతమాతమవుతున్న రోగులు అందిపుచ్చుకొని కార్పొరేట్ వైద్య సౌకర్యాన్ని పొందాలని రాష్ట్రసెకండ్రీ హెల్త్ సంచాలకులు, జిల్లా జె ఎస్ ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు సూచించారు. బుధవారం ఉదయం పట్టణంలోని చాకలి గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ముందుగా సమస్యలపై వచ్చిన ప్రజల ఆరోగ్య అవసరాలను ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని శిబిరాల ద్వారా అందుతున్న వివరాలను తెలియజేశారు. శిబిరాలలో దీర్ఘకాలిక రోగాలు పైన ఆపరేషన్ పైన పరిస్థితి గుర్తించితే కార్పొరేట్ వైద్యం వారికి అందజేసే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు గర్భిణీ ఉంటున్న వార్డులోకి వెళ్లి వారికి వైద్య పరంగా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వారితో మాట్లాడుతూ ప్రైవేట్ లేబుల్లో కూడా ఆరోగ్యశ్రీ ద్వారా స్కానింగ్ తదితర పరీక్షలు చేయించుకోవచ్చు అని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 25 లక్షల వరకు వైద్యశాల అందే పెంపును పెంచిందని ఇకమీదట రోగులు పూర్తిస్థాయిలో ఆరోగ్యశ్రీ సేవలు అందిపుచ్చుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పార్వతీపురం ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్, డిఎంహెచ్వో బి జగన్నాథరావు, జిల్లా ఆసుపత్రిలో సమన్వయకర్త బి వాగ్దేవి, డి ఐ ఓ నారాయణరావు ఎన్జీవోల జిల్లా అధ్యక్షులు జివిఆర్ఎస్ కిషోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 12 వరకు క్లైములు పరిష్కారం

**పార్వతీపురం, జనవరి 10, మేజర్‌న్యూస్:** ముసాయిదా ఓటరు జాబితాపై అందిన క్లైములు, అభ్యంతరాలను ఈ నెల 12తేదీ వరకు పరిష్కరించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ అర్.గోవింద రావు తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాపై 2024 జనవరి 12వ తేదీ వరకు వచ్చిన క్లైములు, అభ్యంతరాలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. తుది జాబితాను 22వ తేదీన ప్రచురణ చేయడం జరుగుతుందన్నారు. 25వ తేదీన జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించకుని కొత్తగా నమోదైన యువ ఓటరులకు ఓటరు గుర్తింపు కార్డులను అన్ని మండల కేంద్రాల్లో అందజేయనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 186354 ఫారాలు స్వీకరించగా, వాటిలో 179811 ఫారాలు పరిష్కరించి ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని తెలిపారు. ఫారమ్ 6 దరఖాస్తులు 43061 స్వీకరించగా 1093 తిరస్కరణ, 41968 నమోదు అయినట్లు తెలిపారు. ఫారమ్ 7 దరఖాస్తు 46067 లకు 2636 తిరస్కరణ, 212 పరిశీలన 42937 నమోదు, 282 పరిశీలన, ఫారమ్ 8 దరఖాస్తులు మొత్తం 97225 దరఖాస్తులకు 1262 తిరస్కరణ, 1050 పరిశీలన 94905 దరఖాస్తులు నమోదు కాగా 8 పెండింగ్ లో ఉన్నట్లు వివరించారు. ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్లపై ప్రజలకు అవగాహన కల్పించుటకు జిల్లాలో శాశ్వత సెంటర్లు, మొబైల్ ప్రదర్శన వ్యాన్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా ఎన్నికల కార్యాలయం



మరియు రిటర్నింగ్ అధికారి ప్రధాన కార్యాలయం లేదా రెవెన్యూ సబ్-డివిజన అధికారుల వద్ద శాశ్వత సెంటర్లు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొబైల్ ప్రదర్శన వ్యాన్ఏర్పాటు చేయడం జరిగిందని, మొబైల్ వ్యాన్ షెడ్యూలు ముందుగా తెలియజేయడం జరుగుతుందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో ప్రజలను పాల్గొనేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అదికారి జె. వెంకటరావు, బి.ఎస్.పి. పార్టీ ప్రతినిధి తామరకండి వెంకటరమణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిదులు వి. శ్రీనివాసరావు, ఎస్. ఉమామేశ్వరరావు, ఆప్ పార్టీ ప్రతినిధి పి.రవికుమార్, జనసేన పార్టీ ప్రతినిధి పైల శ్రీనివాసు, ఎన్నికల సూపరింటెంట్ డి. రవి కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**పార్వతీపురం రూరల్, జనవరి 10, మెజర్‌న్యూస్:** మండలంలోని బాలగొడబ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. బుధవారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఈ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. గతంలో పంచాయతీ పరిధిలో పలు వీధులకు సిసి రోడ్లు ఉండేవి కాదని ,గడపగడపకు తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తించాలన్నారు. ఆయన వెంట ఎంపీపీ శోభారాణి తో పాటు వైసిపి నాయకులు ఉన్నారు.

### ట్రైసైకిల్‌ల పంపిణీ చేసిన జాయింటు కలెక్టరు గోవిందరావు



**పార్వతీపురం, జనవరి 10, మేజర్‌న్యూస్:** జాయింటు కలెక్టరు ఆర్. గోవింద రావు విభిన్న ప్రతిభావంతులకు ట్రైసైకిల్ లను జిల్లా కలెక్టరు కార్యాలయంలో బుధవారం పంపిణీ చేసారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ట్రై సైకిల్స్ మంజూరు చేయవలసినదిగా అర్జీలు పెట్టుకున్న సీతానగరం మండలం పెదనవలమ్ గ్రామానికి చెందిన చింతాడ రాములు మరియు జిమ్మయ్యవలస మండలం జోగులడమ్మ గ్రామానికి చెందిన పాండ్రంగి శంకరరావులకు జాయింటు కలెక్టరు ట్రై సైకిల్ లను అందజేసారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ అధికారి పి. వెంకట రమణ మూర్తి పాల్గొన్నారు.

### అభివృద్ధి చూసే పార్టీలో చేరికలు

#### - ఎమ్మెల్యే జోగారావు



**పార్వతీపురం రూరల్, జనవరి 10, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైసిపి పాలన వల్ల జరిగిన అభివృద్ధి చూసి ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. మండలంలోని వెంకంపేట మాజీ సర్పంచ్, పిఎసిఎస్ అధ్యక్షులు శివ నాయుడు ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాల మహిళలు బుధవారం వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాకప్పి ఆహ్వానం పలికారు. రానున్న రోజుల్లో పార్టీ పరంగా మహిళలకు మరింత అండగా నిలుస్తామని ఎమ్మెల్యేభరోసా ఇచ్చారు. వస్తున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు.

### ఆడుదాం ఆంధ్ర మండల క్రీడా పోటీలు ప్రారంభం



**పాచిపెంట, జనవరి 10, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడా పోటీలను పి కోనవలసలో బుధవారం ఎంపీపీ బడ్నాన ప్రమీల లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఇటువంటి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు అని అన్నారు. యువతలో క్రీడా నైపుణ్యం వెలుగు తీసేందుకు ఈ ఆడదాం ఆంధ్ర పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో ఆడే అవకాశం ఈ పోటీలు ద్వారా లభిస్తుందన్నారు. క్రీడాకారులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాల నాయుడు, పార్టీ జిల్లా కార్యదర్శి పాచిపెంట వీరంనాయుడు, ఎంపీడీఓ లక్ష్మికాంత్, తాసిల్దార్ ఎం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి వివేకానంద జయంతోత్సవాల ప్రారంభం



విశాఖపట్నం, జనవరి 10, మేజర్‌న్యూస్: శ్రీ స్వామి వివేకానంద జయంతోత్సవాలు ప్రారంభం 10వ తేదీ నుండి ఉదయం గాయత్రి హెూమం తో ప్రారంభమైంది. మధ్యాహ్నం 3 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివేకనంద సంస్థ గౌరవ అధ్యక్షులు జహీర్ అహ్మద్ గారు, యువ నాయకులు ద్రోణం రాజు. శ్రీవత్సవ గారు పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు శ్రీపాల అప్పలాచార్య గురు పీఠం బృందం వారిచే సంకీర్తన కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం వివేకానంద ర్యాలీ నిర్వహించబడింది. ఈ రాలికి జెండా ఊపి డాక్టర్ జహీర్ అహ్మద్ గారు, శ్రీ వాత్సవ గారు ర్యాలీని ప్రారంభించారు. ఈ రాలి వివేకానంద సంస్థ నుండి కొత్త రోడ్డు మీదగా %నెబతీబజుఖుఎ% మార్కెట్ , రాణి బొమ్మ లేదుగా ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో చిన్నారులు వివేకానంద వేషధారణలో ఆకర్షించబడ్డారు. ఈ కార్యక్రమంలో ట్యూషన్ విద్యార్థులు, వివేకనంద సంస్థ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ఈ.సి.ఈ మ్యాడ్ ఫెస్ట్




మద్రిపాలెం, జనవరి 10 మేజర్ న్యూస్: విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం టెక్ఫెస్ట్ మెమరబుల్ అండ్ డాజిలింగ్ అట్టహాసంగా జరిగింది. టెక్ఫెస్ట్ లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన పి.పి.టి ప్రజెంటేషన్, పేపర్ ప్రజెంటేషన్, సర్క్యూట్ డిజైన్ సెమినార్స్ ఫోటోగ్రఫీ, క్రీడలు , మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రిన్సిపాల్ డాక్టర్ వి. శ్రీధర్ పట్నాయక్, ఈ.సి.ఈ విభాగ అధిపతి బీ. జీవన్ రావు, మరియు పలు విభాగ అధిపతుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. శ్రీధర్ పట్నాయక్, పలు విభాగాల హెచ్.ఓ.డీ లు ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించి, మ్యాడ్ టెక్ఫెస్ట్ ద్వారా నూతన ఆవిష్కరణలు సృష్టించి సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలి

## కబ్జాదారుల నుండి భూమిని కాపాడండి



భీమునిపట్నం,జనవరి 10, మేజర్ న్యూస్ : తాళ్లవలస పంచాయతీలో సర్వే నంబర్ 137/2,1లో బోని కృష్ణ రావు,బోని బంగారప్పాడునకు :112/1402 పట్ట 1992లో అప్పటి గవర్నమెంట్ మంజూరు చేశారు. ఎస్ఎఫ్ఏ ప్రకారం ఈ సర్వే నంబర్ లో ఐదు ఎకరాల 63 సెంట్లు విస్తీర్ణం ఉంది.ఇందులో ఎకరం భూమి నీ అప్పటి ప్రభుత్వం ఇస్తే మొక్కలు వేయడానికి వెళ్లితే కొంతమంది వ్యక్తులు ఈభూమి తనదేనంటూ వాళ్ళపై దౌర్జన్యం చేసారని బోని కృష్ణ రావు కుటుంబ సభ్యులు ఆరోపించారు. కొంతమంది రెవెన్యూ వ్యక్తులు ఈ భూమి బడా నాయకుల చేతిలో ఉందని ఈ భూమిని వదిలేస్తే మంచిదని లేని పక్షాన ప్రాణాలే పోతాయని హెచ్చరించారని తెలిపారు.స్థానిక విఆర్ఓ,ఎమ్మార్వో ఆర్డీఏ ఎవ్వరికి చెప్పిన సరే పట్టించుకోవట్లేదని కోపోతున్నాను.ఈ పంచాయతీలో అక్రమాలు జరుగుతున్న రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోవట్లేదన్నారు. డబ్బులు ఇస్తే ఏ పనైనా జరుగుతుందని ఆరోపిస్తున్నారు.ఎస్సీ ఎస్టీల ప్రభుత్వం అని జగనన్న చెప్తున్నా ఏఒక్క ఎస్సీలకు కనీసం న్యాయం జరగట్లేదని అందుకు కారణం మా కుటుంబమే కారణం మని తెలిపారు. గవర్నమెంట్ మాకు ఇచ్చిన భూమికి,మా కుటుంబానికి రక్షణ కల్పించేలా కూడాలని కోరు కుంటున్నాను..

## పద్మనాభంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం

వాలీబాల్ విజేతగా పద్మనాభం గ్రామ జట్టు

కబడ్డీ విజేతగా రేవిడి జట్టు.



పద్మనాభం, జనవరి10,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు పద్మనాభం మండలంలో ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో బుదవారం అధికారులు చేపట్టిన మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు కార్యక్రమం జాతరలా జరిగింది. గోస్తనీ విద్యాపీఠ్ లో ఈ కార్యక్రమంను రాంబాబు ప్రారంభించారు. అయితే ఈ స్కూలలో వాలీబాల్,షటిల్ కాక్, రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీ పోటీలను,కృష్ణాపురం గ్రామంలో క్రికెట్, పద్మనాభం కె.జి.బి.వి.పాఠశాలలో బాలికలకు కబడ్డీ, ఖోఖో పోటీలను నిర్వహించారు. అయితే మండల స్థాయిలో వాలీబాల్ పోటీలలో పద్మనాభం జట్టు, బాలురల కబడ్డీలో రేవిడి జట్టు విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, నాయకులు పద్మనాభం, సన్యాసినాయుడు, ఈశ్వరరావు, ఇ.ఒ.ఆర్.డి. కమార్, పి.ఈ.టి.లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## చెట్టి బలిజ రాష్ట్ర అధ్యక్షులుగా రాము



ఆనందపురం జనవరి 10 మేజర్ న్యూస్:ఆంధ్ర రాష్ట్ర యాత సంక్షేమ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఆనందపురం గ్రామంలో ఎన్నుకోవడం జరిగినది సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా చోడిఆదినారాయణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అంగటి రాము గొర్ల సూరిబాబు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా %ఆ% లీగల్ అడ్వైజర్ గా అండి బోయిన లక్ష్మి వర్కింగ్ ప్రెసిడెంట్ వనము శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చిట్టి బోయిన రాము, అండి బోయిన అప్పారావు, అంగటి నానాజీ, కార్యదర్శులుగా బాడితబోయిన రాములప్పుడు చెల్లుబోయిన దుర్గారావు పట్నాల వెంకటేష్ ఉప కార్యదర్శులు బుత్తల రాజు, అంగటి మూర్తి సహకార దర్శులుగా కట్ట మాణిక్యం వడిశిల శ్రీను కమిటీ సభ్యులుగా కొప్పా రామలక్ష్మి జిత్తుగా ఎర్రి నాయుడు రీసు రమణ ఎన్నుకోవడం జరిగినదిఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అంగటి రాము మాట్లాడుతూ వరుసగా రెండవసారి అధ్యక్ష పదవి అప్పగించడం బాధ్యత మరింత పెరిగింది అన్నారు

# రోడ్లపై భోగి మంటలు వేయరాదు

### - జీవీఎంసీవి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ



విశాఖపట్నం, జనవరి 10, మేజర్‌న్యూస్: విశాఖ నగర ప్రజలు రానున్న భోగి పండుగ నాడు భోగి మంటలను రోడ్లపై వేసి రోడ్లను అశుభ్రపరుస్తూ మరమ్మతులకు గురి చేయరాదని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ నగర ప్రజలకు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం నగర ప్రజలు భోగి పండుగను ఎంతో సంబరంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. విశాఖ నగరాన్ని పర్యావరణహితంగా, కాలుష్యరహితంగా జివిఎంసి తీర్చిదిద్దుతున్నందున, భోగి మంటలలో వాడి పారేసిన పాత టైర్లతో, కాలుష్యాన్ని విరజిమ్మే వస్తువులతో మంటలను వేయకుండా పర్యావరణహితంగా హరిత భోగిని అందరూ ఆనందంగా జరుపు కోవాలని కమిషనర్ తెలిపారు. భోగిమంటలు రోడ్లపై వేయడం వలన రోడ్లపై ఉన్న తారు కరిగి రోడ్లు పాడవుతాయని, మంటలు వలన రోడ్ల పై గుంతలు ఏర్పడతాయని, ఖరాబు చెందిన రోడ్లను మరల కొత్తగా వేయుటకు జివిఎంసికి ఎంతో ఆర్థికపరమైన నష్టం వాటిల్లడమే కాకుండా నగర సుందరీకరణకు భంగం కలుగుతుందన్నారు. ఈ విషయమై నగర ప్రజలు భోగిమంటలను బహిరంగ ప్రదేశాలు, మైదానం, ఖాళీ స్థలాలలో వేసుకోవాలని కమిషనర్ సూచించారు. అందుకు భిన్నంగా అతిక్రమిస్తూ రోడ్లపై భోగిమంటలు వేసే వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రోడ్లపై భోగిమంటలు వేయకుండా బహిరంగ ప్రదేశాలు, మైదానం, ఖాళీ స్థలాలలో భోగిమంటలు వేసుకునే విధంగా ప్రజలకు, కాలనీ వాసులకు సచివాలయ సిబ్బంది వారి పరిధిలోని అవగాహనను చేపట్టాలని కమిషనర్ తెలిపారు. వార్డు కార్పొరేటర్లు, స్వచ్ఛంద సంస్థలు, నివాసిత సంక్షేమ సంఘ సభ్యులు వారి పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించి భోగిమంటలను రోడ్లపై వేయకుండా ఖాళీ స్థలాలలో వేసుకునే విధంగా అవగాహన కల్పించాలని కమిషనర్ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## 'ఉత్సాహంగా సాగిన జనభాగీధారి చైతన్య కార్యక్రమాలు

### అంబేద్కర్ జీవిత విశేషాలపై లఘు చిత్రాల ప్రదర్శన



విశాఖపట్నం, జనవరి 10 మేజర్‌న్యూస్:జిల్లాలో జనభాగీధారి పేరిట నిర్వహించిన చైతన్య కార్యక్రమాలు రెండో రోజు ఉత్సాహభరితంగా సాగాయి. డా. బి. ఆర్. అంబేద్కర్ జీవిత విశేషాలను తెలుపుతూ స్థానిక అంబేద్కర్ భవన్లో పలు లఘు చిత్రాలు ప్రదర్శించారు. అదే విధంగా పలు ఘట్టాలను తెలుపుతూ ఛాయా చిత్ర ప్రదర్శన కూడా జరిగింది. రెండో రోజు కూడా పలువురు దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఇక్కడ ప్రదర్శితమైన లఘు చిత్రాల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఉత్తమ చిత్రానికి నగదు బహుమతి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేయనున్నారు. ఈ క్రమంలో బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్లో అంబేద్కర్ జీవితంలో చోటు చేసుకున్న పలు ఘట్టాలకు సంబంధించిన లఘు చిత్రాలు ప్రదర్శించగా ప్రేక్షకులు ఆసక్తిగా తిలకించారు. ఛాయా చిత్ర ప్రదర్శనలో ఉంచిన అంశాలు పలువురిని ఆలోచింపజేశాయి.కార్యక్రమాల్లో డీపీవో శ్రీనివాసరావు, డీఎల్డీవో పూర్ణిమాదేవి, జీవీఎంసీ అధికారులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింట్లో ఉచిత ఆరోగ్య ప్రదాత జగనన్న అంటున్న అవంతి



తగరపువలస, జనవరి 10, మేజర్‌న్యూస్ :భీమిలి నియోజకవర్గం - 1వ వార్డు (తగరపువలస బంతాట మైదానం ) - 10-1 -2024 - బుధ వారం.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 1వ వార్డు తగరపువలస బంతాట మైదానంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో అందించే వైద్య సేవల శిబిరాల విషయంలో ఎక్కడా ఎలాంటి రాజీ పడవద్దు అంటున్న మాజీ మంత్రి అవంతి. కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య వంతమైన సమాజమే లక్ష్యంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష అనే వినూత్న కార్యక్రమం కి శ్రీకారం చుట్టిందని,దీని ప్రాముఖ్యమైన లక్ష్యం ప్రతీ పేదవాడికి ఉచిత వైద్యం అందించాలన్నదే అని,ఇందులో భాగంగా వైద్యులు స్వయంగా ప్రజలు చెంతకు వెళ్ళి ,వారికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు అందజేస్తున్నారు అని,ఆరోగ్య శ్రీ మొట్ట మొదటి గా గుర్తుకు వచ్చేది దివంగత ముఖ్యమంత్రి రాజన్న అని, ఆరోగ్య శ్రీ సృష్టి కర్త అయితే ఆయన కుమారుడైన జగనన్న ఆరోగ్య ప్రదాత అని,ఆయన మస్తిష్కం లో పుట్టిన ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వాడ వాడలా ప్రతీ వీదికి ప్రతీ గడప కు ప్రతీ కుటుంబం కి చేరువై ఈ ఆరోగ్య సురక్ష శిబిరాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అంతేకాక గ్రామ గ్రామాన నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తుంది అని,జగనన్న ప్రవేశపెట్టి ఆరోగ్య సురక్ష పై ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించడం తో పాటు విద్య శిబిరాలు నిర్వాహణ తో పాటు శిబిరాలకు ప్రజలను తరలించడం లో సంపూర్ణ బాధ్యత ప్రతీ ఒక్కరు తీసుకోవాలని జగనన్న పాలన ఆలోచనా విధానం కి విధేయులుగా నడవడమే మన అందరి ప్రామాణికం అని, మదురవాడ జోన్ లో అధిక సంఖ్యలో రోజు వారి కూలి చేసుకునే పేద మధ్యతరగతి ప్రజలు ఉన్నారని నేను యంయల్ఏ గా ఇక్కడే 6 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ముఖ్యమంత్రి ఏమి చొరవతో నిర్మాణం చేపట్టి మెరుగైన వైద్యం అందించడం జరిగింది భీమిలి ప్రజలు దీవెనలతో మళ్ళీ గెలిచి మరిన్ని మంచి సేవలు అందిస్తానని మాట్లాడాంఅనంతరం వైద్య శిబిరం లో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను అవంతి చేతులు మీదుగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివ నందీష్ బాబు - ప్రభుత్వ అధికారులు - వైద్య సిబ్బంది - 1,2వార్డు శ్రేణులు - ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు - సచివాలయం కన్వీనర్ లు - గృహ సారథులు - ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులు వాలంటీర్లు :అవంతి




భీమునిపట్నం రూరల్, జనవరి 10, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా వాళ్ళు సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా తమ సేవలు ద్వారా అందించినందుకు గాను మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వారికి ఆత్మీత కానుకలు అందించే కార్యక్రమం అవంతి ఇంజినీరింగ్ కళాశాల లో అవంతి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం రాబోవు సంక్రాంతి పండుగ ను పురష్కరించుకుని అవంతి కేకు ను కట్ చేసి వైసిపి శ్రేణులు కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ ప్రభుత్వం కి ప్రజలకు మధ్య జగనన్న నియమించిన వారదులు మీరైనా,మీరంతా జగనన్న మానసిక పుత్రులు పుత్రికలు మీపై జగనన్న కు ఎంత నమ్మకం ఉందంటే పాలన యంత్రాంగం నే మీకు అప్పగించారని,ప్రజలకు ఏం పథకం అందాలన్నా మీ సంతకం లేనిదే అందే పరిస్థితి లేదని,మీరు గడప గడపకు వెళ్ళి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొని ప్రజలకు అందిస్తున్న సేవలు ఎనలేనివని, ప్రభుత్వ అధికారులు నాయకులు మీరు మనమంతా కలిసి భాద్యత తో పని చేసి ప్రజలకు సేవలు అందిస్తే ఓ సుభిక్షమైన పాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందని, ప్రత్యర్థులు అవేమి వాలంటీర్ ఉద్యోగాలు ఇంటి ఇంటికి సంచులు మూసుకునే ఉద్యోగం అన్నారు. అదే ప్రత్యర్థులు మాకు మీరు అధికారం ఇస్తే ఇవే గ్రామ సచివాలయాలు వాలంటీర్లు తో మీ వద్దకే సేవలు అందించడం చేస్తామని అలాగే ప్రజలకు ఇలాగే ఉచిత పథకాలు ఇస్తే మన రాష్ట్రం మరో శ్రీలంక అవుతుంది అన్న ఈ ప్రతిపక్ష నేతలే మేము అధికారంలోకి వస్తే వైసిపి ప్రభుత్వం అందించే పథకాలు కొనసాగిస్తామని అనడం వీరి మాటలు కు వీరు ఇచ్చే హామీలకు చాలా ఆస్యాస్యస్పదం గా ఉంటుంది అని, వీరికి తెలుసు గ్రామ సచివాలయాలు, వాలంటీర్లు వ్యవస్థ ఎంత గొప్పగా ఉంది అన్న విషయం కనుక మీరంతా ప్రజలకు సేవలు అందించాలి అన్నదే మొదటి ప్రాధాన్యత గా భావించి వారికి మరిన్ని సేవలు అందించాలన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించడమే లక్ష్యంగా తీసుకున్న విధానంలో భాగంగా సామాజిక న్యాయ శిల్పం, డా.బి.ఆర్ అంబేద్కర్ స్మృతులను పేరిట జనవరి 19 నా ప్రారంభం కాబోయే 125 అడుగుల విగ్రహం ఆవిష్కరణ పోస్టర్ ను అవంతి గారి దళిత నాయకులు, మండలం వైసిపి నాయకులు చేతులు మీదుగా ఆవిష్కరించారు. అనంతరం అవంతి, శివ నందీష్ బాబు, శ్రావణ్ కుమార్ చేతులు మీదుగా ప్రభుత్వ పాలన యంత్రాంగం లో గల వారదులైన వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి పండుగ కానుకలు అందివ్వడం జరిగింది.అనంతరం అవంతి గారు ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును విచ్చేసిన వారి అందరికి వడ్డించడ జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా రీజనల్ యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివ నందీష్ బాబు, భీమిలి నియోజకవర్గం వైసిపి నాయకులు శ్రావణ్ కుమార్, భీమిలి మండలం వైసిపి శ్రేణులు ఆయా ఆయా గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## రాతియుగం కావాలా - స్వర్ణయుగం కావాలా ప్రజలు తేల్చుకోవాలి

బొబ్బిలి, జనవరి 10, మేజర్‌న్యూస్: రాష్ట్రం లో రాతి యుగం కావాలా, స్వర్ణ యుగం కావాలా ప్రజలు తేల్చుకోవాలని మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు.ఈ మేరకు బుధవారం రాజాం కళాశాల గ్రౌండ్ లో రా కదలిరా బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పరిపాలన అంతా రాతి యుగం అని, అదే రానున్న ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి వచ్చాక స్వర్ణ యుగం తీసుకొస్తామని చంద్రబాబు నాయుడు తెలిపారు. స్వర్ణ యుగం కోసం సంకల్పం చేస్తున్నానని తెలిపారు. బొబ్బిలి రాజులు, విజయనగరం రాజులు ప్రజలు కోసం పరిపాలన చేశారని చెప్పారు. ఈ జగన్ సైకో లా పరిపాలన చేసేస్తున్నారని చంద్రబాబు నాయుడు నిప్పులు చెరిగారు.జగన్ కు ఓటేస్తే బాదుడే బాదుడు తో ప్రజలు ఇబ్బందులు పడతారని చెప్పారు. ఈ ప్రభుత్వం హయాంలో ధరలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో సంక్రాంతి కి చంద్రన్న కానుకలు ఇచ్చానని దీంతో మహిళలు ఎంతో సంతోషంగా పండుగ చేసుకున్నారని తెలిపారు. అలాగే తన హయాంలో చంద్రన్న భీమా, విదేశీ విద్య వంటి అనేక పథకాలను అందజేయడం జరిగిందని చెప్పారు. ఈ జగన్ ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన అతి చెత్త ప్రభుత్వం అని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని తెలిపారు. లిక్కర్ ధరలు పెంచి మందుబాబులు నడ్డి విరిచాడు అని దీంతో మహిళలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యపానం సంపూర్తిగా అమలు చేస్తామని, లేనిపక్షంలో 2024 ఎన్నికల్లో ఓటు అడగనని తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు.అలాగే రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శించారు.ఈ ప్రభుత్వం హయాంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా పట్టు పడుతున్నాయని ఈమేరకు ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానం లో ఉందని చెప్పారు.ఈ అయిదేళ్ళ లో డిఎస్సీ,పరిశ్రమలు లేవని అన్నారు. జగన్ కమిషన్ల కు కక్కుర్తి పడడం వలన పరిశ్రమలు మన రాష్ట్రానికి రావడం లేదని ఇతర రాష్ట్రాల కు తరలిపోతు



నాయని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు మూడు వేల నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఏడాదికి నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, అయిదేళ్ళ లో ఇరువై లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్ర కు సంపూర్తిగా సాగు నీరు, రోడ్ల నిర్మాణం, గొల్లాది వద్ద బ్రిడ్జి నిర్మాణం, పారాది రోడ్ వంటివి అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఉత్తరాంధ్ర లో బిసిలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.తన హయాంలో 1600 వందల కోట్ల తో సాగునీటి కోసం నిధులు మంజూరు చేసిందని దీంతో తోటపల్లి,తారకరామ, వంశధార, మడ్డువలస ప్రాజెక్టులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్ ఛార్జ్ బేబీ నాయనా, మాజీ మంత్రి సుజయ్ నాయనా,కళా వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే లు కె. అప్పలనాయుడు, కోండ్రు మురళి, తెంటు లక్ష్ముము నాయుడు, కిమిడి నాగార్జున, జనసేన నాయకులు లోకం మాధవి,పడాలి భారతి తదితరులు పాల్గొన్నారు.

### రానున్న రోజుల్లో 2024 గాను

## స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా



, అనంతపురం జనవరి 10 మేజర్ న్యూస్ మండలంలోని వెల్లంకి టు దొర తోట ఎస్సీ కాలనీలో బీ వెంకట్రావు తన రెండు కిడ్నీలు కోల్పోయి దాతల కోసం ఎదురుచూస్తూ ప్రాణాన్ని అరిచేతులో పెట్టుకొని జీవనం సాగిస్తున్న వెంకట్రావు కోసం ఓ ఎస్ జి ఫౌండేషన్ శివ దళాయి ద్వారా తెలుసుకొని ఈరోజు భీమిలి నియోజకవర్గం లో రానున్న రోజుల్లో 2024 గాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాగోతి నాగమణి బాధితులను పరామర్శించి వారి మంచి చెడ్డలు తీసుకొని వారికి తమా శక్తి కొలది ఆర్థిక సాయం చేసి ధైర్యం చెప్పి నేను మీ ఇంటి ఆడపిల్లని మీకు సమస్య వస్తే నాకు సమస్య వచ్చినట్టే నా కుటుంబంలో కష్టం వస్తే ఆదుకోవడానికి నేనెప్పుడూ ముందుంటానని అదేవిధంగా పర్యటనలో భాగంగా గ్రామాల్లో చాలా అవకతవకలు నేను గమనించాను నన్ను గాని మీరు రానున్న ఎలక్షన్ లో గెలిపిస్తే ఆ సమస్యలన్నీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలన్నిటికీ పరిష్కార మార్గం చూపిస్తానని చెప్పారు

## భక్తి శ్రద్దలతో మాస శివరాత్రి పూజలు

### -శివాలయం ఆదాయం, సిఈడి ఉద్యోగుల పై సిబిఐ విచారణ



గాజువాక ,మేజర్ న్యూస్:స్టీలు ప్లాంట్ బిసి గేటు లోపల వెలిసిన అతి పురాతన పర్వతవర్దిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం లో మాస శివరాత్రి సందర్భంగా బుధవారం రుద్రాభిషేకలు ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో మహా శివునికి పూజలు సమర్పించారు. ముఖ్యంగా విశాఖపట్నం స్టీలుప్లాంట్ ప్రభుత్వ రంగం లో కొనసాగే విదంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేయాలనీ, ఈ నూతన సంవత్సరం స్టీలు ప్లాంట్ అభివృద్ధి బాటలో పయనించి ఆర్థికంగా ఎదగాలని కోరుతూ మహా శివుణ్ణి ప్రార్ధించారు. అనంతరం జరిగిన అన్న ప్రసాద కార్యక్రమనికి కోకోవెన్ అధికారి శ్రీనివాస రెడ్డి ఆర్థిక సహాయం చేయగా భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

సి ఈ డి ఉద్యోగులపై సి బి ఐ విచారణ జరపాలి

సిఇడి విభాగం సిబ్బంది స్టీల్ ప్లాంట్ అతి పురాతన శివాలయంను అధీనం లో ఉంచుకోవడం పై పలు విభాగల కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేసారు.అందరిని కలుపుకొని వెళ్లాలని దేవాలయం ఎ ఒక్కరి ఆస్తి కాదని, కార్తీక మాసం లో లక్షలది రూపాయలు ఆదాయం వస్తే జమా, ఖర్చులు అడిగిన వారి పై సిఇడి విభాగం ఉద్యోగులు విరుచుకు పడటం పద్ధతి కాదని పలువురు భక్తులు విమర్శించారు. సిఈడి ఉద్యోగులు తమ ప్రాంతంలో ఉన్న శివాలయం మాదే అంటూ మేము ఎవరికీ జమా లెక్కలు చెప్పనవసరం లేదని మీకు దిక్కుంది చేసుకోండని పలువురుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్తీక మాసం నాలుగో సోమవారం నాడు లక్షలాదిమంది భక్తులు శివుని దర్శించుకునేందుకు రాగా వచ్చిన విరాళాలు, భక్తులు ఇచ్చే లక్షల కానుకలను , సిఈడి ఉద్యోగులు, ఏం చేశారని దానిపై సిబిఐ విచారణ తక్షణమే జరపాలని పలువురు కోరుతున్నారు. లక్షలాది మంది ప్రజలు వచ్చినప్పుడు కనీసం భక్తులకు సౌకర్యాలు చూపకుండా ఆలయం లోపల ఉన్న ఉద్యోగులు కమిటీ సభ్యులు భక్తులపై తమ ఆగ్రహాన్ని, ప్రతాపాన్ని చూపిస్తూ విరుచుకుపట్టడం పలువురు ఆలయ కమిటీ సభ్యులు ఉద్యోగులపై మండిపడుతున్నారు.తక్షణమే పర్వత వర్ధిని రామలింగేశ్వర ఆలయం ఆస్తులు, వీరి దగ్గర ఉన్న మొత్తలపై అడిట్ నిర్వహించి భక్తులకు తెలియజేయాలనీ పలువురు కోరుతున్నారు

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ లీగల్ సెక్రెటరీకీ ఘన సన్మానం



గాజువాక, మేజర్ న్యూస్:అనకాపల్లి శిరిడి సాయి లా కాలేజీలో జరిగిన మానవ హక్కుల పరిరక్షణ సమావేశం లో న్యాయవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ పి సంపత్ కుమార్, అదనపు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది బొడ్డెడ రాజగోపాల్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ లీగల్ సెక్రటరీ కాంద్రేగుల లీలా హరిప్రసాద్, కరస్పాండెంట్ పెంటకోట వెంకటరావు , ప్రిన్సిపాల్ శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలేజీ యాజమాన్యం న్యాయవాది కాంద్రేగుల లీలా హరిప్రసాద్ కి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా లీలా హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ హక్కుల గురించి తెలుసుకున్నప్పుడే మానవ హక్కుల మీద పోరాటం చేయగలమన్నారు. న్యాయవాది విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అందరూ న్యాయం కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీ తెలుగు సంక్రాంతి సంబరాలు

విశాఖపట్నం, మేజర్ న్యూస్ జనవరి10:వెండితెర, బుల్లితెర తారలు అంతా కలిసి ఒకే వేదికపై చేరి ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్న ప్రత్యేక కార్యక్రమం పండగంటే ఇట్టా వుండాలా జనవరి 14న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుందని మీడియా ప్రతినిధి తెలిపారు. యాంకర్ రవి, వర్షిణి నటుడు రాజ శేఖర్, జీవిత సందడి చేసిన ఈ వేడుక ఆద్యంతం వినోదం, నవ్వులు, ఉత్సాహంతో కోలాహలంగా సాగుతుందని . రకరకాల వంటలు, పిండి వంటలు. సంప్రదాయాన్ని, సంస్కృతిని ఇనుమడించేలా రికార్డు సంఖ్యలో 500 రకాల ఆహార పదార్థాలతో తయారుచేసిన అతిపెద్ద థాళీని తయారు చేసిందన్నారు .రెండో రోజు బావ మరదళ్ల సరదా సంబరంగా ప్రసారం కానున్న ఈ కార్యక్రమంలో శ్యామల, సౌమ్య యాంకర్ గా వ్యవహరించగా జీ తెలుగు నటీనటులతో పాటు, నటీనటులు రాశి, ఆమని, సుమన్ పాల్గొని వినోదాన్ని రెట్టింపు చేశారన్నారు, 'సలార్' సినిమాలో నటించిన బాల నటులు వేసిన స్కిట్లు, చేసిన అల్లరి వినోదాన్ని పంచుతుందని ఈ సంక్రాంతి వేడుకలో హనుమాన్ చిత్రబృందం కూడా పాల్గొని ప్రేక్షకులను అలరించనుందన్నారు . ఈ జనవరి 14, 15 తేదీల్లో సంప్రదాయం, వినోదం, సంక్రాంతి స్ఫూర్తితో పండుగ జరుపుకునేందుకు సన్నద్ధమవుతున్నారు.